# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంచిక :02 సంపుటి :174 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 శనివారం సెప్టెంబర్ 13 2025


## అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తిరుపతి

టూరిజం పాలసీపై ఇన్వెస్టర్ మీట్‌లో మంత్రి దుర్గేశ్



2

## మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

**జగన్ హయాంలో వైద్య విద్య మరీ అధ్వానం**
**పిపిపి పద్ధతిలోనే కళాశాలల నిర్వహణ**
**తేల్చి చెప్పిన సిఎం చంద్రబాబు**
**జగన్ హయాంలో నిర్లక్ష్యంపై మండిపడ్డ అనిత**
**టెండర్లను రద్దుచేసే అధికారం లేదన్న సత్యకుమార్**

అమరావతి,సెప్టెంబర్12 ): జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్ధతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు,



2

వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు.

## రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు

మరోమారు స్పష్టం చేసిన అచ్చన్నాయుడు




2

## రానున్న దశాబ్దకాలంలో మారనున్న రూపురేఖలు

**ఖఠిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం**
**స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు**
**అమరావతిలో నిర్వహించినకాన్‌క్లేవ్‌లో చంద్రబాబు**

అమరావతి,సెప్టెంబర్12( ):భారతదేశానికి నాలుగోసారీ ప్రధానిగా నరేంద్రమోదీనే ఉంటారని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. వచ్చే దశాబ్దంలో ఏపీతోపాటు, దేశంలో అద్భుతాలు జరుగు తాయని ఆయన అన్నారు. ఒక సీఎంగా భావితరాల కోసం ఆలోచన చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అమరావతిలో నిర్వహించిన ఓ ప్రైవేట్ కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏపీ రూపురేఖలు ఎలా ఉండబోతున్నాయనే అంశాన్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. 1994లో చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని




ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.

## సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అమలుచేసి చూపాం**

**పురపాలక శాఖమంత్రి నారాయణ వెల్లడి**

విజయవాడ,సెప్టెంబర్12( సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేసేశామని మంత్రి నారాయణ తెలిపారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లను సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ భారత్‌కు అనుగుణంగా స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఏర్పా-టైందని తెలిపారు. స్వచ్ఛమైన తాగు నీరు, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ ప్రజలకు ఎంతో కీలకమైందని చెప్పారు.



2

రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులున్నా.. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు చేశామన్నారు. స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు-వివరించారు.

## ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు యోచన

**తెలుగు సినిమా గ్లోబల్ అవుతోందన్న పవన్ కళ్యాణ్**

న్యూఢిల్లీ,సెప్టెంబర్12(ఆర్ఎన్ఎ): తెలుగు సినిమా ఇప్పుడు గ్లోబల్ సినిమా అవుతోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీనటు-డు పవన్ కల్యాణ్ అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా(ఎన్ఎస్‌డీ) కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ఎస్‌డీని చూస్తే మినీ ఇండియాలా దర్శనమిస్తోందని చెప్పారు. తనకు నటన నేర్పిన సత్యానంద్ ఎస్ఎస్‌డీ గురించి గొప్పగా చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. కళలు లేకపోతే సమాజంలో హింస ప్రబలుతుందని వ్యాఖ్యానించారు. ఏపీలో ఎన్ఎస్‌డీ క్యాంపస్ ఏర్పాటు-చేసే ఆలోచనలో ఉన్నామన్నారు. క్యాంపస్ ఏర్పాటు-పై సీఎం చంద్రబాబుతో చర్చిస్తానని తెలిపారు.



## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడమే చంద్రబాబు లక్ష్యం: బొత్స సత్యనారాయణ

-స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రజా ఉద్యమంతోనే సాధ్యమన్న బొత్స
-విశాఖ ఉక్కు పరిరక్షణే తమ పార్టీ లక్ష్యమని వెల్లడి
-ప్లాంట్ ను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వబోమని వ్యాఖ్య



2

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చూసి జగన్‌లో ఫ్రస్ట్రేషన్: గంటా

-ఆయన మానసిక పరిస్థితిపై సందేహంగా ఉందన్న మాజీ మంత్రి
-వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితం కావడంతో జగన్ లో అసహనం
-కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని ఆరోపించిన గంటా శ్రీనివాసరావు

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తే వారి స్పందన ఎలా ఉంటుందో చెప్పడానికి అనంతపురంలో నిర్వహించిన 'సూపర్ సిక్స్ - సూపర్ హిట్' సభే నిదర్శనమని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విశాఖ ఎంవీపీ కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంటా మాట్లాడారు.



2

## నేత్రదానం పక్షోత్సవాల కార్యక్రమంలో "రవి ప్రకాష్" కు మొమెంటో ఇచ్చి సత్కారం

కావలి,



బుధవారంరోజున కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ కి 40వ నేత్రదానం పక్షోత్సవాల సందర్భంగా సర్టిఫికేట్ తో చిరుసత్కారం చేసుకున్న కామాక్షి, రవిప్రకాష్ తరుపున 08-09-2025 తేదీన నెల్లూరు లో జరిగిన 40వ నేత్రదానం పక్షోత్సవాలు సన్మాన కార్యక్రమం లో పాల్గొని రవిప్రకాష్ సర్టిఫికేట్ స్మారకాన్ని రిప్రెసెంట్ గా అందుకొన్నారు.ఆ స్మారకాన్ని తిరిగి రవిప్రకాష్ కి అందజేయడం జరిగింది.కామాక్షి మాట్లాడుతు ఈ 40వ నేత్రదానం కార్యక్రమం లో పాల్గొని నేత్రదానం ఎలా చెయ్యాలి ఎలాంటి వారు చెయ్యాలి ఎలాంటి వారు చెయ్యకూడదు అనే విషయం తెలుసుకున్నాను,నా బంధువులకి మరియు మిత్రులకి తెలిపి వాళ్ల కి కూడా నేత్రదానం పై అవగాహన చేస్తాను అని, నావల్ల ఐనంత వరకు నేత్రదానం చేపిస్తాను అని ప్రతిజ్ఞ చేసారు. మరియు యీ మహత్కార్యం లో నన్ను భాగం చేసిన కావలి ఇండియన్ రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మరియు అభయం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ఇల్లింద్ర శ్రీవాణి, జిల్లా అంధత్వ నివారణ కార్యక్రమం నిర్వహకురాలు డా.ఎం.సర్వాణి మరియు వాసవివనిత లెజెండ్స్ ప్రెసిడెంట్ దుగ్గిశెట్టి.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం పరిమళించువేళ

### ఆపద్భాందవ సేవా ట్రస్ట్, మధుసూదన్ రావు సేవలు ప్రశంసనీయం

కావలి,



కావలి వైకుంఠపురం నివాసి సుభాషిణి అనే వికలాంగురాలు అనారోగ్యంతో ఉండగా, వారి కుటుంబ సభ్యులు కొన్ని రోజుల క్రితం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చేర్చి ఆమె గురించి ఎలాంటి శ్రద్ద తీసుకోలేదు.ఈ నేపధ్యంలో..ఆ సుభాషిణిని కావలి రైల్వే ప్లాట్ ఫారం మీద వదలేసి వెళ్లారు. ఈ విషయం ది హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు వి యం యన్ ఆర్ మాలీ దృష్టికి వచ్చిన వెంటనే ఏలూరుపాడు నందు వృద్దాశ్రమమును నడుపుతున్న ఆపద్భాంధవ సేవా ట్రస్ట్ అధ్యక్షులు, సేవాతత్పరులు డాక్టర్ దామమధుసూదన్ రావుతో ఫోన్ ద్వారామాట్లాడి,వారి దగ్గరకు చేర్చడం జరిగింది.మధు వెంటనే స్పందించి, ఆమెకు ఆశ్రయం కల్పించి, రక్త పరీక్షలు, చేయించి, ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగింది. ఆమెకు కీళ్ల వాతము, పసికర్లు ఉన్నవి, పైకి లేవలేని క్లిష్ట పరిస్థితిలో ఉన్నది. ఆమె రక్త సంబంధికులు ఎవరు శ్రద్ధ చూపకపోగా... మానవత్వం, మంటకలిసివేళ, అన్ని తానై, ఆపద్భాంధవ మధుసూదన్ పరిచర్యలు చేస్తున్నారు వారికి పట్టణంలో ని ప్రజలు హృదయ పూర్వక ధన్యవాదములు, అభినందనలు తెలుపుతున్నారు

## ఎమ్మెల్యేగా డాక్టర్ పిసి ఆదిత్య

కావలి,

తెలుగు సినీ రంగంలో నిత్య ప్రయోగశాలి విలక్షణ దర్శకుడు డాక్టర్ పిసి ఆదిత్య ఎమ్మెల్యే పాత్రలో నటిస్తున్నారు. నటుడిగా పిసి ఆదిత్య ఇప్పటికే నిరూపించుకున్నారు అయితే ఈ ఎమ్మెల్యే పాత్ర ప్రత్యేకత ఏంటంటే కన్నడ చిత్రంలో ప్రముఖ కీలకమైన ఎమ్మెల్యే పాత్రలోనటించడం విశేషం. నిన్న కర్ణాటక జిల్లా దొడ్బల్లాపూర్ అమ్మవారి దేవాలయంలో శ్రీ వాసవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై కృష్ణమోహన్ దర్శక నిర్మాతగా ప్రారంభమైన కన్నడ చిత్రం దైవపుత్ర లో అత్యంత కీలకమైన ఎమ్మెల్యే పాత్రలో డాక్టర్ పి సి ఆదిత్య తొలిసారిగా కన్నడ చిత్రంలో నటిస్తూ రంగ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హీరో సుదీర్ హీరోయిన్ సువర్ణ ఇతర నటీనటులు దర్శక నిర్మాత కృష్ణమోహన్ ఆదిత్య కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. కన్నడ చిత్ర రంగంలో తనకు లభించిన ఈ తొలి అవకాశం ఇచ్చినటువంటి మిత్రుడు దర్శక నిర్మాత కృష్ణమోహన్ కి కృతజ్ఞతలు తెలియ చేస్తూ....ఆదిత్య మాట్లాడుతూ తెలుగు సినీ రంగంలో గత 30 ఏళ్లుగా ఎన్నో ప్రయోగాలు చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పురస్కారాల ప్రశంసలు పొందిన తనకు కనడ సినీ రంగంలో ఇది తొలి అవకాశం అని త్వరలోనే కన్నడ భాష కూడా నేర్చుకొని తదుపరి చిత్రంలో మరింతగా మెరుగులు దిద్దుకుంటానని ఆదిత్య హామీ ఇచ్చారు.తెలుగు సినీ రంగానికి చెందినటువంటి సీనియర్ దర్శకులు నటుడు పిసి ఆదిత్య కన్నడ సినీ రంగంలో అడుగుపెట్టడం పట్ల అతని అభిమానులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.




## కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని కలిసి కృతజ్ఞతలు తెలిపిన వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గుత్తా మహేశ్వర రావు

వలేటివారిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను నియమించింది.. ఒక్కో పిఏసిఎస్ కు ఒక చైర్మన్, నియమించింది. వలేటివారి పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (%ూూజూ%) చైర్మన్ గా ఎంపికైన గుత్తా మహేశ్వరరావు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.తమపై నమ్మకంతో తమను సొసైటీ చైర్మన్ గా నియమించేందుకు సహకరించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు చేయడంతో పాటు పి ఎస్ సి ఎస్ లను అభివృద్ధి పథంలో నడిపించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం టిడిపి నాయకులు వలేటి శ్రీధర్ నాయుడు వలేటి మధు వలేటి నరసింహం కాకుమాని ఆంజనేయులు వలేటి లక్ష్మీనరసింహం పరిటాల భాస్కర్ కాకుమాని హర్ష మన్నం మాధవరావు వలేటి వెంగళరావు గుత్తా అచ్యుత్ పోతురాజు బుజ్జి బత్తుల సుబ్బారావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..




### ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు చూసి

## జగన్ లో ఫ్రస్ట్రేషన్: గంటా

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి మాజీ సీఎం జగన్ లో ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోందని అన్నారు.ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకే పరిమితం కావడం, మరోవైపు టీడీపీ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలతో జగన్ తీవ్ర అసహనానికి లోనవుతున్నారని ఆయన ఆరోపించారు. గత ఎన్నికల్లో ఆ 11 సీట్లన్నా వచ్చాయి.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అవి కూడా రావని గంటా ఎద్దేవా చేశారు. తాజాగా సూపర్ సిక్స్.. సూపర్ హిట్ సభపైనా, మంత్రులపైనా జగన్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఆయన మానసిక పరిస్థితిపై సందేహం కలుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి, హోం, వ్యవసాయ మంత్రులపై ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆరోపించారు.

కాంట్రాక్టర్లను బెదిరిస్తున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో ఆ పార్టీ కార్యాలయాలు తప్ప ఇంకేమీ నిర్మించలేదని, నర్సీపట్నంలో వైద్య కళాశాల నిర్మాణ పనులు కేవలం 8 శాతం మాత్రమే పూర్తి చేశారని చెప్పారు. రుషికొండ ప్యాలెస్ కోసం వెచ్చించిన రూ.500 కోట్లను మెడికల్ కాలేజీలపై పెడితే ఇప్పటికే పూర్తయ్యేవని అన్నారు. వైసీపీ పాలనకంటే రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందిస్తున్నామని, ఈ విషయంపై ఎక్కడైనా సరే చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు

## స్టీల్ ప్లాంట్ ను ప్రైవేట్ పరం చేయడమే చంద్రబాబు లక్ష్యం:

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి వేడి పుట్టిస్తోంది. ఈ వ్యవహారంపై మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవాలంటే అది ప్రజా ఉద్యమం ద్వారానే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేవలం నిరసనలతో కాకుండా, ప్రజలంతా ఏకమై ఉద్యమిస్తేనే కేంద్రం వెనక్కి తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.విశాఖ ఉక్కు పరిరక్షణే తమ పార్టీ ధ్యేయమని పునరుద్ఘాటించిన బొత్స, స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయడమే చంద్రబాబు లక్ష్యమని విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తమ పార్టీ వైఖరి మొదటి నుంచి స్పష్టంగా ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వబోమని ఆయన తేల్చిచెప్పారు.కొంతకాలంగా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించబోతున్నారనే ప్రచారం మళ్లీ ఊపందుకోవడంతో వైసీపీ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంది. విశాఖలో ఆ పార్టీ నేతలు ఇప్పటికే ఆందోళనలు చేపట్టారు. ఉక్కు పరిశ్రమను కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని ఆ పార్టీ నాయకులు హెచ్చరిస్తున్నారు.గతంలో కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించేందుకు ప్రయత్నించినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దాంతో కేంద్రం ఆ నిర్ణయం నుంచి తాత్కాలికంగా వెనక్కి తగ్గింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్‌కు ఆర్థికంగా చేయూతనివ్వడంతో ఆందోళనలు కొంతకాలం సద్దుమణిగాయి. అయితే ఇప్పుడు మళ్లీ ప్రైవేటీకరణ వార్తలు తెరపైకి రావడంతో, బొత్స లాంటి సీనియర్ నేతల వ్యాఖ్యలతో ఈ అంశం రాష్ట్రంలో మరోసారి రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఉత్తమ ఉపాధ్యాయులకు చిరు సత్కారం

తర్లుపాడు :

తర్లుపాడు మండల కేంద్రం అయిన తర్లుపాడు గ్రామం లో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం సుధాకర్ అధ్యక్షతన పాఠశాలలో తర్లుపాడు మండలం లో మండల స్థాయిలో ఉత్తమ అవార్డు గ్రహీతలకు అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు, మార్కాపురం యంఈఓ సుబ్రహ్మణ్యం విచ్చేసారు ఉత్తమ అవార్డు గ్రహీతలు కె బ్రహ్మానందం తర్లుపాడు జడ్పిహెచ్ ఎస్, పఠాన్ రెహ్మాన్ ఖాన్ జడ్పిహెచ్ ఎస్ తుమ్మలచెరువు,చేగిరెడ్డి రామిరెడ్డి ఎల్ హెచ్ ఎస్ తర్లుపాడు,పెరుమాళ్ళ కోటిమోహన్ జడ్పిహెచ్ ఎస్ చెన్నారెడ్డి పల్లి,వి లక్ష్మీ కుమారి జడ్పి హెచ్ ఎస్ కేజీ పాడు,జి రవికుమార్ జడ్పి హెచ్ ఎస్ తాడివారి పల్లి,కె నరసింహులు జడ్పి హెచ్ ఎస్ నాగేళ్ళముడుపు,పి సంధిప్తి కెజిబివి కెజిపాడు,కె మురళి మోహన్ జడ్పి హెచ్ ఎస్ మీర్జపేట,జి రాజగోపాల్ జడ్పిహెచ్ ఎస్ పోతలపాడు పాఠశాలఉత్తమ అవార్డు గ్రహిత లు అయిన ఉపాధ్యాయులకు అవార్డు తో మెమంటో తో శాలువాతో పూల మాలతో ఘనంగా సత్కరించారు అనంతరం గురువు యొక్క గొప్పతనాన్ని విద్యార్థులు అన్ని రంగాలలో రాణించెందుకు నిస్వార్థంగా అందిస్తున్న జ్ఞాన బోధన గురించి తెలియజేసారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా రాజబాబు నియామకం

ఒంగోలు,

రాష్ట్ర ప్రభుత్వం గురువారం 12 మంది కలెక్టర్లకు బదిలీలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రెటరీ గా ఉన్న రాజబాబును ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కు మంచి పేరు ప్రఖ్యాతలుతీసుకొచ్చిన సెక్రెటరీగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం ఉన్న కలెక్టర్ తమిమ్ అన్సరియా గుంటూరు జిల్లాకు బదిలీ అయ్యారు. నూతన కలెక్టర్ రాజబాబు కు రాష్ట్ర వినియోదారుల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు షేక్ నజీర్ భాష శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

విజయవాడ,సెప్టెంబర్12(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అచ్చెన్నాయుడు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు.

## అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తిరుపతి

తిరుపతి,సెప్టెంబర్12(ఆర్ఎన్ఎ): తిరుపతిని యాంకర్ హబ్‌గా చేసి జాతీయ, అంతర్జాతీయ పర్యాటకుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడం, ప్రైవేట్ పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా శుక్రవారం తిరుపతిలోని తాజ్ హోటల్‌లో మంత్రి దుర్గేష్ అధ్యక్షతన రీజనల్ టూరిజం ఇన్వెస్టర్స్ సమ్మిట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో జరుగుతున్న పర్యాటక రంగ అభివృద్ధి, పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు, పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పన, నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక భూ కేటాయింపుల విధానం, పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పాటు- పర్యాటకంగా తిరుపతిలో ఉన్న అవకాశాలను తెలియజేశారు. ఇన్వెస్టర్స్, హోమ్ స్టే ఆపరేటర్స్‌తో మంత్రి ప్రత్యేకంగా చర్చలు జరిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే దాదాపు రూ.12,000 కోట్లు- పర్యాటక పెట్టుబడులు సాధించామంటే ఇన్వెస్టర్లలో ప్రభుత్వంపై ఉన్న విశ్వాసం స్పష్టమవుతోందన్నారు. తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, టూరిజం స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్‌డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగించుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాలలు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణానికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది. కళాశాలలు తొందరగా నిర్మించాలనే ఉద్దేశంతోనే ఈ విధానం తీసుకొచ్చాం అన్నారు. జగన్ చేసిన పాపం వల్ల.. వైద్య విద్య అడ్మిషన్లు తీసుకురాలేక పోయాం. పీపీపీ విధానంలో టెండర్లు వేసేందుకు ముందుకొస్తే జగన్ బెదిరిస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మళ్లీ అధికారం లోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నారు. ఆహా అంటున్న వైద్య కళాశాలలు ఎక్కడున్నాయో చెబితే.. జగన్‌ను నేనే అక్కడికి తీసుకెళ్తా. ఆయన ఆహా అంటారో.. ఓహో అంటారో చూద్దామని అనిత అన్నారు. వైకాపా హయాంలో ఐదేళ్లలో వైద్యకళాశాల భవన నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ నిద్రపోయారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. వైకాపా నేతలు ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైద్యకళాశాలకు భవనాలు నిర్మించక పోవడంతో వేలాది మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారని చెప్పారు. లక్షలాది మందికి వైద్యం అందలేదని ఆక్షేపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణ టెండర్లు రద్దు చేస్తానని జగన్ ప్రకటించడం దారుణమని.. అలా రద్దు చేయడం ఎవరి తరమూ కాదన్నారు.

## సూపర్ సిక్స్‌లో 90 శాతం అమలు

85 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను ఏడాదిలోగా తొలగించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని వెల్లడించారు. ఇప్పటివరకూ 81 లక్షల టన్నుల చెత్త తొలగించినట్లు- చెప్పారు. ముఖ్యమంత్రి ఇచ్చిన టార్గెట్ అక్టోబర్ రెండో తేదీకి ముందుగానే 85 లక్షల టన్నుల వేస్ట్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు ఆదేశాలతో మున్సిపాలిటీ-ల్లో అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. రాష్ట్రంలో 10 వేస్ట్ టు- ఎనర్జీ ఎ÷-లాంట్‌లు ఏర్పాటు- చేయాలని 2014లో నిర్ణయించినట్లు- గుర్తుచేశారు. ఇప్పటికే ఉన్న రెండు ఎ÷-లాంట్లకు అదనంగా త్వరలో కొత్తగా ఆరు ఎ÷-లాంట్ల నిర్మాణాలు ప్రారంభం కానున్నాయని వివరించారు. ఈ ఎ÷-లాంట్లు- అందుబాటు-లోకి వస్తే ప్రతి రోజూ వచ్చే 7000 టన్నుల చెత్తలో 6500 టన్నుల చెత్త విద్యుత్‌గా మారిపోతుందన్నారు. అదే జరిగితే దేశంలోనే ఏపీ నెంబర్ వన్ అవుతుందని చెప్పుకొచ్చారు.

రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటి నుంచి వచ్చే నీటిని ట్రీ-ట్‌మెంట్ ఎ÷-లాంట్ల ద్వారా ట్రీ-ట్ చేసి బయటకు పంపిస్తామన్నారు. మున్సిపాలిటీ-లు, పంచాయతీల్లో డ్రైనేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు- పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ప్రతి ఇంటికీ 100 శాతం స్వచ్ఛమైన తాగు నీరు కుళాయిల ద్వారా అందిస్తామని ప్రకటించారు. కార్పొరేషన్ బోర్డు చైర్మన్, డైరెక్టర్లు, అధికారులతో కలిసి స్వచ్ఛ ఏపీ దిశగా పని చేస్తారని కోరుకుంటు-న్నట్లు- నారాయణ చెప్పారు.



## అంబేద్కర్ యూత్ సహకారంతో కుట్టు మిషన్ల పంపిణీ



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలం రామన్నపాలెం గ్రామంలో మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించే లక్ష్యంతో హెూప్ మినిస్ట్రీస్ సంస్థ, అంబేద్కర్ యూత్ సహకారంతో సబ్సిడీపై కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. జీలుగుమిల్లి రామన్నపాలెం కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో 60 మంది మహిళలకు రూ. 3,600 సబ్సిడీతో కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా హెూప్ మినిస్ట్రీస్ అధినేత గడ్డం సామ్యూల్ జాషువా మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అంబేద్కర్ యూత్ అధ్యక్షులు దారా మనోజ్ మాట్లాడుతూ, ఈ కుట్టు మిషన్ల ద్వారా మహిళలు తమ కుటుంబాలకు అండగా నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కుట్టు మిషన్లు మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారిని స్వయం ఉపాధి వైపు నడిపించడంలో కీలకపాత్ర పోషిస్తాయని మనోజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ హాజరై, మహిళలకు మిషన్లు అందజేశారు. సబ్సిడీపై కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు హెూప్ మినిస్ట్రీస్ మరియు అంబేద్కర్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడానికి అంబేద్కర్ సిద్ధంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ ఉపాధ్యక్షులు అరుణ్, సెక్రటరీ మానుకొండ మాధవ్, రాజేష్, జనార్ధన్, బొంతు రామకృష్ణ, దాసరి అనిల్, బొంతు రామారావు, సిద్దేసి సంతోష్, చాబత్తుల అంజిత్, యూత్ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## అధిష్టానం ఆదేశాల మేరకు సూపర్ హిట్టు సూపర్ సిక్స్ కార్యక్రమం నిర్వహిస్తాం

-: తుపాకుల వెంకటేశ్వర్లు



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం మాల కొండాపురం గ్రామంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశిస్తే పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు మరియు కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు ఆధ్వర్యంలో సూపర్ హిట్టు సూపర్ సిక్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తాము అని మాలకొండపురం టిడిపి నాయకులు తుపాకుల వెంకటేశ్వర్లు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరికి టిడిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసిపి అసత్య ప్రచారాలు గ్రామంలో ఎవరు నమ్మేటట్టు లేరని ఆయన తెలియజేశారు.



## పేరం గరుడాచలం నాయుడు గారి తూర్పు సత్రం చైర్మెన్ ప్రమాణ స్వీకారం

**ముఖ్య అతిథిగా పాల్గొని ప్రమాణస్వీకారం చేయించిన ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు**

(శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 12 బాపట్ల: పట్టణంలో పేరం గరుడాచలం నాయుడు గారి తూర్పు సత్రం చైర్మెన్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. అనంతరం తూర్పు సత్రం తరుపున విద్యార్థులకు స్కాలర్షిప్ల అందజేశారు. తూర్పు సత్రం కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన సభ్యుల వివరాలు చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, డి. శిరీష, ఆవుల వెంకటసుబ్బమ్మ, ఎన్ రమాదేవి పులివర్తి కిరణ్ పంచాజ్ఞుల రుక్మిణి దేవరకొండ చెన్నకేశవులు శిఖరం శ్రీను కే కిరణ్ ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబుఉమ్మడి గుంటూరు జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ కర్లపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడుగొట్టిపాటి శ్రీకృష్ణ, జనసైనికులు అంజనేష్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆయుధ డిపో తక్షణమే నిలిపివేయాలి - తెల్లం దుర్గారావు (సిపిఎం)



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో జాతీయ ఆయుధ డిపో నిర్మాణ విషయం పై ఈరోజు ఏలూరు జిల్లా కలెక్టర్ సమీక్ష మందిరంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ యాదవ్ డిపో విషయంపై మాట్లాడడం చాలా బాధాకరమని అన్నారు. ఈ సందర్భంగా సి పి ఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మాట్లాడుతూ స్థానిక గిరిజనులు ఇక్కడ ఆయుధ డిపో ఏర్పాటు చెయ్యవద్దంటూ గ్రామసభలను అడ్డుకున్న మరల ఈ విషయం తెరపైకి తేవడం కేవలం గిరిజనులకు అన్యాయం చేయడమే అంటున్నారు. ఈ ఆయుధ కర్మాగారం నిర్మిస్తే గిరిజనులు స్థానిక సాంప్రదాయం, సంస్కృతి కీ దూరమవుతామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తగ్గకపోతే కలిసివచ్చే ప్రజా సంఘాలు, గిరిజన సంఘాలు, వామపక్ష పార్టీలు, మరియు ఇతర పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని అన్నారు. ఏలూరు ఎంపీ మాట్లాడుతూ డిపో ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు భారీ ఉద్యోగాలు వస్తాయి అనడం అవన్నీ అవాస్తవమని అన్నారు. పోలవరం నిర్మించే ముందు ఇదే మాట అప్పటి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఇవే మాటలు చెప్పి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేశారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయుధ డిపో నిర్మాణ పనులు నిలిపి వేస్తున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఉద్యమ బాట పట్టడానికి సిద్ధమంటూ హెచ్చరించారు.

## పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమం

ఏలూరు జిల్లా ప్రతినిధి– ప్రసాద్

(శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలోభాగముగా దివంగత ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ 1626 టి రామ చంద్ర రావు గారి యొక్క కుటుంబానికి కో.ఆపరేటివ్ నుండి రాబడిన 1,02,413 రూ లు చెక్కును రామ చంద్ర రావు యొక్క కుటుంబానికి జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు చెక్కులను అంద చేసినారుదివంగత ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ రామ చంద్ర రావు భార్య గౌరమ్మ మరియు కుమారుడు శ్రీకాంత్ కు అంద చేసిన జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివకిషోర్ ఐపీఎస్ ఈరోజు, శుక్రవారంనాడు ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో చెక్కును కుటుంబ సభ్యులకు అంద చేసినారుఈ చెక్కు ప్రదానం దివంగత ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ రామ చంద్ర రావు కుటుంబానికి అందాల్సిన ప్రభుత్వ రాయితీలలో భాగంగా జరిగింది. పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని ప్రోత్సహించేందుకు, వారి



కుటుంబాలకు అండగా ఉండేందుకు ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ప్రభుత్వపరంగా అందవలసిన రాయితీలు సకాలంలో అందేలా మరియు వారి యొక్క కుటుంబ సభ్యులలో ఒక్కరికి కారుణ్య నియమానికి సిఫార్సు చేస్తాను అని జిల్లా ఎస్పీ తన వంతు కృషి చేస్తానని దివంగత రామ చంద్ర రావు యొక్క కుటుంబానికి హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా పోలీస్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఏ ఆర్, ఆర్ ఎస్ ఐ శ్రీనివాసరావు మరియు పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## మాదిగ కార్పోరేషన్ చైర్మన్ను మర్యాదపూర్వకంగా కలిసిన... ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు శ్రీరాములు

నంద్యాల ప్రతినిధి – సుధాకర్ (శుభోదయం న్యూస్): కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవిని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి ఉద్యోగుల సమస్యలపై చర్చించడం జరిగిందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా మీ యొక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారం చేసే విధంగా నా వంతు నేను కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలియపరిచారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పూల బొకే అందించి జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గల్లెల రాముడు, కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా నాయకులు కరుణాకర్, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్, ఎంఆర్పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## కదిరి మహిళా విభాగం అధ్యక్షురాలిగా కె .విజయలక్ష్మి



కదిరి, (శుభోదయం న్యూస్): వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన కనుమల విజయలక్ష్మి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి నియామకపు ఉత్తర్వులు అందినట్లు శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. తనను నియోజక వర్గం మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఎంపికయ్యేదుకు సహకరించిన పార్టీ సమన్వయ కర్త బీఎస్ మక్బూల్ అహమ్మద్ కు, మండల కన్వీనర్ అశోక్ రెడ్డి, నాయకులకు ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు. కదిరి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాగా విజయలక్ష్మి వైఎస్ఆర్సీపీ ఆవిర్భావం నుంచి 13 సంవత్సరాలుగా మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.

## నల్లగుట్లపల్లి జడ్పీ హైస్కూల్ నందు పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు



తనకల్లు, (శుభోదయం న్యూస్ ): తలుపల కొక్క%శీ%టి డాక్టర్ లోకేశ్వరెడ్డి ఆదేశాలు మేరకు తనకల్లు మండలంలోని దిగువ తోట్లి పల్లి గ్రామపంచాయతీలో గల నల్లగుట్లపల్లి జడ్పీ హైస్కూల్లో ఆప్తా ల్మిక్ ఆఫీసర్ టి .గణేష్ రెడ్డి ,హెడ్ మాస్టర్ శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది.గణేష్ రెడ్డి మాట్లాడుతూ 152 మంది విద్యార్థులు కు గానూ 11 మందికి కంటి అద్దాలు అవసరం ఉంది అని తెలియ చేసారు. “సర్వేంద్రియానాం నయనం ప్రధానం “ అని తెలియ చేయడం జరిగింది. కంటి చూపు బాగా ఉండడానికి తీసుకోవలసిన ఆహారం, ఆకు కూరలు, కూరగాయలు,పాలు,గుడ్లు, పోషకాహార పదార్థాలు ఎక్కువగా వున్న ఆహార పదార్థాలు తీసుకోవాలని తెలియ చేయడం జరిగింది. ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జి . ముసలరెడ్డి హెల్త్ అసిస్టెంట్ మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే వ్యాధులు గురించి విద్యార్థులకు నీటి ద్వారా వ్యాప్తి చెందే టైఫాయిడ్,కామెర్లు మరియు డయేరియా జబ్బులు, వస్తాయని మరియు దోమలు ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు పెరుగుతాయని తెలియజేయడం జరిగింది.ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని పరిసర ప్రాంతాలలో ఉన్న డ్రమ్ములు, తొట్టెలు,బిందెలు, టైర్లు,రోళ్లు,నిల్వ ఉన్న నీళ్లలో లార్వా వృద్ధి చెందుతాయని తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టర్ శ్రీధర్ రెడ్డి , ఆప్తాల్మిక్ ఆఫీసర్ టి. గణేష్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ జి. ముసలరెడ్డి, సి హెచ్ ఓ, మంజుల, ఏ ఎన్ ఎం రెడ్డెమ్మ,ఆశా కార్యకర్తలు కళావతి, మంజుల పాల్గొనడం జరిగింది

## రైల్వే ట్రాక్ పక్కన నివసిస్తున్న నిరు పేదలకు ప్రభుత్వ భూమి కేటాయించాలి

-బహుజన సమాజ్ పార్టీ

బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్): చీరాల నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి చిట్టిమల సంగీతరావు గారి ఆధ్వర్యంలో వేటపాలెం మండలం వేటపాలెం రైల్వే స్టేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్ కాలనీ వాసులు కొన్ని సంవత్సరాల నుండి రైల్వే ట్రాక్ పక్కన చిన్న చిన్న గృహాలు నిర్మించుకొని జీవిస్తున్నారు. రైల్వే డిపార్ట్మెంట్ వారు వచ్చి పేదలు వేసుకున్న ఇళ్లను తొలగించుటకు నోటీసులు ఇచ్చి ఉన్నారు కాబట్టి ఈరోజు వేటపాలెం మండల తాసిల్దార్ కార్యాలయంలో పేదల ఇండ్లు తొలగించే వారికి ప్రభుత్వ భూమి కేటాయించాలని గౌరవ ఎమ్మార్వో గారిని కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కటారి లలిత దేవి అద్దంకి శివప్రసాద్ అద్దంకి ఆదిలక్ష్మి, శామ్యూల్ గారు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42% అమలు చేయాలి

-ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల

బాపట్ల, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 12 : రాబోయే శాసనసభ సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలనీ అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు .బాపట్లలో జరిగిన విలేకర్ల సమావేశంలో వరప్రసాద్ యాదవ్, బీసీ ప్రముఖులు,భావపురి విద్యాసంస్థల డైరెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నవ సుబ్బారావు తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహా లో డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఏపీలో ఎన్టీఆర్ ఆశయ సాధనకు బీసీ లకు చంద్రబాబు ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అమలు ఖరారు చేసాకే ఎన్నికలు నిర్వహించాలని వరప్రసాద్ యాదవ్ సీఎం కు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికలలో టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బీసీ వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు వెంటనే బీసీ సామాజిక రక్షణ చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ కోరారు . ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం నుండి బీసీ లకు మినహాయింపు ఇవ్వాలని, బీసీ లు ఎస్సీ ఎస్టీ లు పై సామూహిక దాడులకు పాల్పడిన బీసీ లపై ఎస్సీ ఎస్టీ లు దాడులకు,సాంఘిక్ బహి స్కరణ లకు పాల్పడిన ఆయా చట్టాలు అమలు అయ్యేలా బీసీ సామాజిక రక్షణ చట్టం రూపకల్పన చేయాలని సీఎం



చంద్రబాబు నాయుడు కు వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఎన్ బీసీ ఎఫ్ డి సి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

# వైసిపి అసత్య ప్రచారాలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు

## వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ కందుకూర్ రోడ్ లోని స్థానిక మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆఫీసులో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహారావు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి గారి ఆశీస్సులతో మండల టిడిపి అధ్యక్ష పదవికి నియమితులైన ని పేర్కొన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి గెలుపును అందరి సహకారంతో విజయం సాధిస్తామని తెలిపారు. కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ గారు మాట్లాడుతూ యన్. డి.ఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని.. వై.సి.పి నాయకులు జీర్ణించుకోలేక... యూరియా కొరత అంటూ అబద్ధాల ప్రచారం చేస్తున్నారని. వీరి మాటలను రైతు సోదరులు నమ్మవద్దని కోరారు. వైసీపీ నాయకులు కార్యకర్తలు కూడా సూపర్ సిక్స్ పథకాలు వినియోగించుకుంటున్నారు అని తెలియజేశారు ఈసమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు యస్. డి అమీర్ బాబు,పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నోస్సం నాగేంద్ర చారి, టిడిపి నాయకులు పిడుగు శ్రీనివాసులు పందిటి హరీష్, వాయినేని రాఘవ, ఫిష్



రంతుల్లా , ఫత్తు మస్తాన్, మంద్ల రమణయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఎస్ఐ ని సస్పెండ్ చేయాలిసస్పెండ్ చేసేదాకా పోరాటం సాగిస్తాం

### : సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): అవినీతికి పాల్పడుతున్న ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, పోలీస్ స్టేషన్ లో అంతా తానై అవినీతి వసూళ్లకు పాల్పడుతున్న కానిస్టేబుల్ చంద్ర నాయక్ లను వెంటనే సస్పెండ్ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు అన్నారు. సిపిఎం జిల్లా నాయకుడు ఊసా వెంకటేశ్వర్లు పై ఎస్సై వెంకటేశ్వర నాయక్, కానిస్టేబుల్ చంద్ర నాయక్ ల దాడిని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కమిటి సభ్యులు కే మాల్యాద్రి అధ్యక్షతన శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ సెంటర్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు మాట్లాడుతూ సిఎస్పురం ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, కానిస్టేబుల్ చంద్రనాయక్ తోడుగా అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. వినాయక చవితి పండుగకు అన్ని అనుమతులు ఉచితమని వాడవాడలా పండగ జరుపుకోవాలని ప్రభుత్వం చెబుతుంటే సిఎస్పురం ఎస్ఐ వినాయక విగ్రహం ఏర్పాటుకు రూ 2 వేలు, డీజే వాడుకుంటే రూ 20 వేలు, పాట కచేరి ఏర్పాటు చేస్తే రూ 40 వేలు ఇలా ప్రతిదానికి ఓ రేటు నిర్ణయించి అక్రమాలకు పాల్పడ్డారన్నారన్నారు. ఆటో కార్మికులపై దౌర్జన్యం చేయడం, కోర్టు వివాదంలో ఉన్న విషయాలలో కూడా కలుగజేసుకుని పంచాయతీలు చేయడం, బూతులు తిడుతూ దాడికి పాల్పడడం, తన అవినీతిని ప్రశ్నించిన వారిపై దాడి చేయడం షరా మామూలుగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో ఎస్సై అవినీతిని ప్రశ్నించిన సిపిఎం పార్టీ నాయకులు ఊసా వెంకటేశ్వర్లు ఓ రైతుకు సంబంధించిన భూ వివాదంలో రైతుతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లిన సమయంలో అసభ్య పదజాలంతో దూషించి దాడి చేయడం ను ఆయన తీవ్రంగా ఖండించారు. సమస్యలు పరిష్కరించడానికి పోలీసులు ఉన్నారు కానీ సమస్యలు సృష్టించి ప్రజలపై దౌర్జన్యం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు ఇవాళ అవినీతిలో



కూరుకుపోయి దందాలు చేస్తూ రౌడీలుగా వ్యవహరిస్తుంటే ఇక ప్రజలకు రక్షణ ఎక్కడ ఉంది అని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి పోలీసుల వల్ల నిజాయితీగా పనిచేసే పోలీసులందరికీ చెడ్డ పేరు చేస్తున్నారన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జీవి కొండారెడ్డి మాట్లాడుతూ భూ సమస్య అవినీతి సమస్య ఎక్కడ ఉంటే పేద ప్రజలకు ఎక్కడ అన్యాయం జరుగుతుందో అక్కడ ప్రజల తరఫున రైతుల కోసం సిపిఎం పార్టీ పనిచేస్తుందన్నారు. పేద ప్రజలకు రైతులకు అన్యాయం చేస్తుంటే ప్రశ్నించే వారిపై దౌర్జన్యం చేస్తున్న అవినీతి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకునేంతవరకు మండలాల స్థాయి, డివిజన్ ల స్థాయి, జిల్లా స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సారాయి ఉద్యమాలలో పోరాటం చేసిన ఘనత ఈ ప్రాంత వాసులదని ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరిగితే కమ్యూనిస్టులు చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఒక




కమ్యూనిస్టు నాయకుడు పై దౌర్జన్యం చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకునేంతవరకు ఈ పోరాటం ఆగదు అన్నారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కోర్టు వివాదంలో ఉన్న భూ సమస్యపై ఎస్ఐ ఓ రైతుని పిలిచి పంచాయతీ చేస్తుంటే ఆ రైతు తరఫున పంచాయతీకి వెళ్లిన ఊసా వెంకటేశ్వర్లపై ఎస్ఐ దాడి చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సిఎస్పురం ఎస్ఐ వెంకటేశ్వర నాయక్ కానిస్టేబుల్ చంద్రనాయక్ ల ప్రవర్తన ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థకే అవమానకరం అని ఆయన అన్నారు. కోర్టులో ఉన్న కేసును రైతును పిలిపించి విచారించే హక్కు ఎస్ఐకి ఎవరిచ్చారు అని ఆయన ప్రశ్నించారు. అనంతరం సుందరయ్య భవన్ సెంటర్ నుంచి సీఐ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సిఐ భీమా నాయక్ అందుబాటులో లేని కారణంగా సిఐ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు షేక్ షమీ, సిఎస్పురం సిపిఎం మండల కార్యదర్శి ఉసా రాజ్యలక్ష్మి, ఎస్ తిరుపతి రెడ్డి, ఎం రత్నారెడ్డి, యాట వీరనారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, షేక్ అల్లాబక్ష్, షేక్ కాసిం సాహెబ్, సయ్యద్ గౌస్ బాషా, షేక్ మహాపీరా,ఎం రామయ్య, షేక్ నాయబ్,, సిహెచ్ ఆదినారాయణ, అంకేపల్లి వెంకటేశ్వర్లు, పొదిలి నరసింహులు, జయ రావు, షేక్ గౌస్ బాషా, పలువురు పాల్గొన్నారు.

# అసత్య ప్రచారాలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

## కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు శుక్రవారం స్థానిక మహాలక్ష్మి మిల్క్ డైరీ ఆయన కార్యాలయంలో టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు సహకారంతో నాపై నమ్మకంతో పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక చేసిన సందర్భంగా ముందుగా వారికి కృతజ్ఞతలు తెలియజేశారు నాపై నమ్మకంతో ఇంత పెద్ద భారాన్ని నాపై ఉంచినందుకు వమ్ము చేయకుండా టిడిపి పార్టీని స్థానిక సమస్త ఎన్నికల్లో కార్యకర్తల,మరియు నాయకులు, మరియు పార్టీ అభిమానుల సహకారంతో పార్టీని బలోపేతం చేస్తానని అన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల్లోటిడిపి జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు నిన్న గురువారం మార్కొండపురం గ్రామంలో వైసీపీ నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అసత్య ప్రచారాలు చేసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారు తప్పుఅసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన పోరాటం చేయకుండా కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధిని, సంక్షేమ పథకాలని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవ్వ తాతలకు 4000 రూపాయలు, వికలాంగులకు6000 రూపాయలు శాశ్వత వికలాంగులకు 15000 రూపాయలు ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం, మహిళలకు స్త్రీ శక్తి పథకం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, యువతకు 8 లక్షల ఉద్యోగాలు, ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వం



కూటమి ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, అమీర్జాన్, కనిగిరి వాణిజ్య విభాగ అధ్యక్షులు పందిటి హరీష్, వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు, ఫిష్ రంతుల్లా, పట్టణ మాజీ అధ్యక్షులు కాజా రహమతుల్లా, మండ్ల రమణయ్య, వాయినేని రాఘవ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పామూరులో ఏపీటీఎఫ్ నిరసన ర్యాలీ

### ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాసులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఫ్యాప్టో) రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన "నిరసన వారం" కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ పామూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ర్యాలీ నిర్వహించి తాహసిల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు . ఏపిటిఎఫ్ పామూరు మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మేకల శ్రీనివాసులు, షేక్ ఖాజా మస్తాన్ , జిల్లా కౌన్సిలర్ మచ్చ ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగినది. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మచ్చ ప్రసాద్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలల దాటినా , ఉపాధ్యాయులకు రావలసిన సరెండర్ లీవ్, డి ఏ బకాయిలు ఏవి విడుదల కాలేదని, ఆర్థికపరమైన సమస్యలు ఎక్కడికి అక్కడే పేరుకుపోయాయని, ఉద్యోగ ఉపాధ్యాయులలో ఉన్న అసంతృప్తిని ప్రభుత్వం గుర్తించి పెండింగ్లో ఉన్న 4 డీఎ లను తక్షణమే విడుదల చేయాలనీ, సి పి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, మెమో 57 ను తక్షణం అమలు చేయాలని, 30% ఐ ఆర్ ప్రకటించాలని, పి ఆర్ సి కమిటీ ను వెంటనే నియామకం చేయాలని, ఉపాధ్యాయులకు రావలసిన అరియర్స్ చెల్లించాలని, రిటైర్డ్ ఉద్యోగుల లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని, అనవసర యాప్ లు, అసెస్మెంట్ బుక్ లెట్ విధానాన్ని రద్దు చేసి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ ల సాధన కోసం వారం రోజుల పాటు జరిగే నిరసన కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని



విజయవంతం చేయాలని వారు ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రహ్మాన్, నరేంద్ర, బాలాంజనేయులు, వినోద్, ఇశ్రాయేలు, సయ్యద్ ఖాదర్ వలి, టీ రమేష్, సురేష్, ఇర్మియ,ఖాజా, యం ఓంకారం, డి గణేష్, ముప్పూరి మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావుకు....

## అభినందనలు తెలియజేసిన పిడుగు శ్రీనివాసులు, వాయినేని రాఘవ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి ఆశీస్సులతో పామూరు మండల టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావుకు అభినందనలు తెలియజేసిన పామూరు పట్టణ టిడిపి నాయకులు వార్డ్ మెంబర్ పిడుగు శ్రీనివాసులు మరియు వాయినేని రాఘవ. ఈ కార్యక్రమంలో మందపల్లి మల్లేష్, గాజుల సుబ్బారావు, మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన టిడిపి నాయకులు అంచురి వెంకటరెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం గోపాలపురం గ్రామ టిడిపి నాయకులు అంచూరి వెంకటరెడ్డి మేనల్లుడు శ్రీను ఆరవ వర్ధంతి సందర్భంగా పామూరు పట్టణంలో యాచుకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో శ్రీను మా నుంచి దూరం అవడం మా కుటుంబానికి తీరం లోటు అని వారి ఆత్మకు శాంతి కలగాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావిడి సుబ్బయ్య, టిడిపి నాయకులు షేక్ చిన్న హాజరత్, గాయకవాడ శివాజీ, ఎద్దుల శివ, తదితరులు పాల్గొన్నారు.

## తాతపూడి రాముని పరామర్శించిన వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతీకి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాతపూడి రాము పరామర్శించిన పామూరు మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి కొన్ని రోజులుగా తీవ్రమైన జ్వరంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ఆయనను పరమర్శించి ఆరోగ్య పట్ల పలు సూచనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ చాంద్ భాషా (బుజ్జి), జొన్నలగడ్డ గోవిందయ్య, ప్రకాశం జిల్లా ఎస్సీ నాయకుడు పోతుల రమేష్ బాబు, కనిగిరి నియోజకవర్గం ఎస్టీ సేల్ శ్రీను, కాలేశా, తాతపూడి ఎలీషా, దండే తిరుపతి, తాతపూడి రోశయ్య, తాతపూడి నరసయ్య మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి రథసారదులైన బొల్లా నరసింహారావు యారవ రమా శ్రీనివాసులను ఘనంగా సన్మానించిన మన్నం రమణయ్య



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణం లోని మహాలక్ష్మి బిఎంసి గారి డైరీ నందు పామూరు మండల నూతన టిడిపి అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావు మరియు కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ శ్రీనివాసరావు కలసి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కంబాలదిన్నె పంచాయతీ అధ్యక్షులు మన్నం రమణయ్య రజాసాయిపేట గ్రామ టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో రజ సాయిపేట టిడిపి సీనియర్ నాయకులు పొన్నగంటి చిన్న రోశయ్య బూతు నెంబర్ 295 కో కన్వీనర్ వద్దినేని వెంకటేశ్వర్లు దగ్గు బాలగోపాల్ గవ్వలపల్లి మాధవరావు మేలింగ్ రమేషు మేలింగ్ కొండలరావు మేలింగ్ వెంగయ్య దత్తాత్రేయ మేలింగ్ చిన్న రమేషు తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకం నకు ప్రత్యేక బస్సులు వెయ్యాలి

### -వృద్ధులు.. మహిళలు.. మహిళా సంఘాలు

కనిగిరి

తెలుగు దేశ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో స్త్రీ శక్తి పథకం ఒకటి. ప్రభుత్వం మీద భారం పడుతున్నప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం పాఠకులకు విధితమే. పథకం వల్ల మహిళలకు మేలు జరుగుతున్నప్పటికీ ముఖ్యంగా వృద్ధులు ప్రయాణం వర్ణాతీతంగా మారిందనటానికి బస్సుల్లో మహిళలు కెపాసిటీకి మించి బస్సుల్లో ప్రయాణం చేయడం వృద్ధులకు సీట్లు లేక ఇబ్బంది పడుతున్న విషయం బాధాకరమైనప్పటికీ ప్రయాణం తప్పనిసరి అయిందనీ వృద్ధులు వాపోతున్నారు. శ్రీ శక్తి పథకం ప్రవేశపెట్టిన తర్వాత కనిగిరి ప్రాంతంలో కొన్ని రూట్ల బస్సుల్లో తగాదాలు జరిగినట్లు సిబ్బందిపై కూడా దాడులు జరిగినట్టు కూడా ప్రజలు అనుకుంటున్నారు. దాడులు జరిగిన సందర్భాలను బట్టి బస్సుల్లో శిక్షలు జరిమానాలు సంబంధించిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు కూడా చేశారు. ఈ విషయంలో ఆర్టీసీ సిబ్బంది కొంతమంది మహిళలు కొంతమంది వృద్ధులు ఫిర్యాదు చేసినట్లు ప్రజలు అనుకుంటున్నా రు. ఫిర్యాదుల మేరకే కనిగిరి ఆర్టీసీ డిపో ఎండి పర్యటన జరిగి ఉంటుందని ప్రజలనుకుంటున్నారు. ఎండి పర్యటన గోప్యంగా ఉంచారనేది ప్రజల్లో వినికిడి. ఎలాంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు స్త్రీ శక్తి పథకము కింద ప్రత్యేకంగా మహిళలకు బస్సులు కేటాయించాలని మహిళలు మహిళా సంఘాలు ప్రత్యేకంగా ప్రత్యేకంగా వృద్ధులు కోరు తున్నారు

# ఆర్ కె వలి ఆధ్వర్యంలో టిడిపి నాయకులకు సన్మానం

## టిడిపి బలోపేతానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలి

సి ఎస్ పురం మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): టిడిపి బలోపేతానికి పార్టీ శ్రేణులు బాగా పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని మండల నూతన అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల మాజీ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు అన్నారు మండలంలోని మిట్టపాలెం గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహం వద్ద మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన స్ఫూర్తిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా కార్యకర్తలు జోహార్ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేశారు పంచాయతీలోని టిడిపి నాయకుల ఆహ్వాన మేరకు ఆర్ కె వలి ఆధ్వర్యంలో టిడిపి నాయకులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు నూతన మండల పార్టీ అధ్యక్షులు బొబ్బూరి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మాజీ మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు, ఏఎంసి డైరెక్టర్ బండారు వెంకటరమణ, పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, మండల టిడిపి సీనియర్ నాయకులను శాలువా పూలమాలలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాయకులు మరియు పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ తమకు ఇచ్చిన పదవులకు సంపూర్ణ న్యాయం చేసేందుకు నూటికి నూరు శాతం చిత్తశుద్ధితో తమ వంతు కష్టపడి పనిచేస్తామన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశయాలకు, ఆదేశాలకు అనుగుణంగా పార్టీ కోసం పనిచేస్తామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే నాయకుల సేవలను గుర్తిస్తుందని అన్నారు పార్టీ నాయకులు విభేదాలు పక్కనబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎక్కువ కాలం అధికారంలో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు తమకు ఇచ్చిన ఈ బాధ్యతలను నెరవేరుస్తూ, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అందరూ నాయకులు కష్టపడి గ్రామాలలో సమస్యలను పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యన్ సి మాలకొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు అమడసాని బాలకేశవరెడ్డి, అట్లూరి రామకృష్ణంరాజు, మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, కోనంగి వెంకట కొండయ్య, మాజీ





సర్పంచ్ షేక్ దౌలత్, కామనబోయిన వెంకటస్వామి, చావా చంద్రశేఖర్, దొనపాటి మోహన్ రెడ్డి, పాలపర్తి నారాయణరావు, చందలూరీ కాశయ్య, షేక్ అహ్మద్, కాల్వ నరసయ్య, చావా కాశీనాథ్, చావా వెంకట సుబ్బయ్య, ఇండ్ల శ్రీను, షేక్ అహ్మద్ స్థానిక నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# బాపట్ల జిల్లా జాతీయ మత్స్యకారుల సంఘం ఎంపిక

బాపట్ల, (శుభోదయం న్యూస్) : బాపట్ల స్థానిక బెస్తపాలెంలోని మత్స్యకారుల సంఘ కార్యాలయంలో గురువారం నాడు జాతీయ మత్యకార సంఘం చైర్మెన్ జి.నందకుమార్,వర్కింగ్ చైర్మెన్ ప్రభాకరన్, సెక్రటరీ జంద్రల్ అనంత నాగేష్ బాబు ఆదేశాలు మేరకు ఏపీ రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు బాపట్ల జిల్లా లో పర్యటన చేశారు. పర్యటనలో భాగంగా బాపట్ల మాత్స్యకార జిల్లా ఆఫీస్ లో మత్స్య కారనాయకులు తో భేటీ అవడం జరిగినది. బాపట్ల జిల్లాలో కొంతమంది మత్స్యకార నాయకులను జాతీయ మత్స్యకార సంఘంలో కమిటీ సభ్యులు గా వేయుట కు నిరణ్ణయం తీసుకోవడం జగింది.వారి నిర్ణయం ప్రకారం రాష్ట్ర జిల్లాల కమిటీలు వేయడం వేశారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. అప్పలరాజు మాట్లాడుతూ..బాపట్ల జిల్లాలో మండల వారీగా కమిటీలు వెయ్యాలని జిల్లా కమిటీకి సూచించారు,బాపట్ల జిల్లాలో మత్స్యకారుల నివసించే మండలాలు ఎన్ని ఉన్నాయి, ఏ ఏ మండలంలో మత్స్యకార గ్రామాలు ఎన్ని ఉన్నాయి, ఏ గ్రామం లో ఎంతమంది మత్స్య కారులు వున్నారో సర్వే చెయ్యాలని జిల్లా కమిటీకి అప్పలరాజు సూచించడం జరిగినది. ఈ కమిటీలో ఏపీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు బసంగారి అంకయ్య,బాపట్ల జిల్లా అధ్యక్షులుగా మారం రవికుమార్, బాపట్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చొక్కా రాంబాబు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పిక్కి సంతోష్ కుమార్, జిల్లా జాయింట్ సెక్రెటరీ పిక్కి సామిల్,జిల్లాలో రెండవ జాయింట్ సెక్రటరీ సభ్యులు కుర్రు ఏడుకొండలు, బాపట్ల మండల అధ్యక్షులు ఎడ్ల సత్యనారాయణ, సుండూరి మండలం అధ్యక్షులుగా అవనిగడ్డ సాంబశివరావు, నిజాంపట్నం మండలం అధ్యక్షులుగా బొమ్మిడి నాగేశ్వరరావు, పిట్ల వాని పాలెం మండల అధ్యక్షులుగా కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు, వేటపాలెం మండలం అధ్యక్షులుగా ఆవుల తిరుమల రావు,చీరాల మండలం అధ్యక్షులు కందాల సత్తిబాబు ను ఈ కమిటీలో సభ్యులగా వెయ్యడం జరిగినది. అనంతరం



మారం రవి కుమార్ మాట్లాడుతూ..అన్ని మండలలనుంచి ఎంతమంది మత్స్యకారులు ఉన్నారో తెలుసుకుని ఎవరైనా యూనియన్ లో లేకపోతే వారిని కూడా యూనియన్ లో చేర్పించలని, మన సమస్యలు ఏమైనా ఉంటే రాష్ట్ర సభ్యులు మన వెంట ఉండి న్యాయం జరిగేలా మనకి సహకరిస్తామని మాట ఇచ్చారని రవికుమార్ అన్నారు.తదుపరిసభ్యులందరుకి జిల్లా అధ్యక్షులు మారం రవి సమక్షంలో ఏపీ స్టేట్ అధ్యక్షులు మోస అప్పలరాజు బాధ్యతలు ఇవ్వడం జరిగినది.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% అమలు చేయాలి

### -ఓ బి సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్

బాపట్ల, (శుభోదయం న్యూస్): రాబోయే శాసనసభ సమావేశంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలి ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల రాబోయే శాసనసభ సమావేశాలలో స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీ లకు 42% రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలనీ అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు .బాపట్లలో జరిగిన విలేకర్ల సమావేశంలో వరప్రసాద్ యాదవ్, బీసీ ప్రముఖులు,భావపురి విద్యాసంస్థల డైరెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు, ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నవ సుబ్బారావు తో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరహా లో డెటికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఏపీలో ఎన్టీఆర్ ఆశయ సాధనకు బీసీ లకు చంద్రబాబు ప్రభుత్వం 42% రిజర్వేషన్లు అమలు ఖరారు చేసాకే ఎన్నికలు నిర్వహించాలని వరప్రసాద్ యాదవ్ సీఎం కు విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికలలో టీడీపీ సంకీర్ణ ప్రభుత్వం బీసీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బీసీ వర్గాలపై జరుగుతున్న దాడులను ఆరికట్టేందుకు వెంటనే బీసీ సామాజిక రక్షణ చట్టం అమలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ కోరారు . ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం నుండి బీసీ లకు మినహాయింపు ఇవ్వాలని, బీసీ లు ఎస్సీ ఎస్టీ లు పై సామూహిక దాడులకు పాల్పడిన బీసీ లపై ఎస్సీ ఎస్టీ లు దాడులకు,సాంఘిక్ బహి స్కరణ లకు పాల్పడిన ఆయా చట్టాలు అమలు అయ్యేలా బీసీ సామాజిక రక్షణ చట్టం రూపకల్పన చేయాలని సీఎం



చంద్రబాబు నాయుడు కు వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఎన్ బీసీ ఎఫ్ డి సి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ విలేకరుల సమావేశంలో ఓబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పేరయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాంస్కృతిక సారధి

### జిల్లా అధ్యక్షుడిగా సానగొండ రవీందర్

గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం పెద్దపెల్లి జిల్లా కార్యవర్గం ఎన్నికలు బుధవారం నాడు నిర్వహించినారు. ఈ ఎన్నికల్లో సానగొండ రవీందర్ ను పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షుడు సానగొండ రవీందర్ మాట్లాడుతూ. జిల్లాలోని



సారధి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుంది రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుంది. కళాకారుల కష్టసుఖాల లో తోడుగా నిలిచి వారికి అండగా ఉంటామని తెలిపారు కార్యవర్గంలో గౌరవ అధ్యక్షుడిగా దయా నర్సింగ్ గౌరవ సలహాదారులుగా ఈదునూరి పద్మ, దయా సుధాకర్ (గర్జన) ఉపాధ్యక్షుడి గా ఇల్లందుల మల్లేష్ ప్రధాన కార్యదర్శి వడకాపురం రవికుమార్ సహాయ కార్యదర్శి జనగామ రాజనర్సు కోశాధికారి కొండ్ర వెంకన్న బాధ్యతలు స్వీకరించారు జిల్లా సభ్యులు గా బుర్ర శంకర్, మంతెన వెంకటస్వామి, జిన్నారమ, మంథని స్పందన, శ్వేత, నారగోని సరిత, ఎస్ కే సమీరా, ఉప్పు స్పందన, కన్నూరి రేణుక, కట్కూరి శ్రీవల్లి, సుధీర్, రాజేశ్వరి, తదితరులు ఎన్నికయ్యారు.

# విద్యుత్ షాట్ సర్క్యూట్‌తో దుకాణం దగ్ధం

### -సుమారు 4 లక్షల 50 వేలు ఆస్తి నష్టం

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 12 (శుభోదయం న్యూస్ ): కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేద్రంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొండవార్ రాకేష్ హోల్ సేల్ ఏజెన్సీ దుకాణంలో శుక్రవారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాట్ సర్క్యూట్ జరిగింది. దీంతో ఒక్కసారిగా దుకాణంలో మంటలు చెలరేగి, నిమిషాల్లోనే మంటలు వ్యాపించి దుకాణం అగ్నికి ఆహుతైంది. దుకాణంలో మంటలు భారీ స్థాయిలో ఎగిసిపడడంతో స్థానికులు వెంటనే ఫైర్ స్టేషన్ సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి



చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. విషయం తెలుకున్న ఎస్సై విజయ్ కొండ ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంపై స్థానికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అగ్నిమాపక సిబ్బందికి, పోలీస్ సిబ్బంది స్థానికులు సహాయం అందించడంతో మంటలను ఆర్పేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ. 4 లక్షల 50 వేల వరకు ఆస్తినష్టం జరిగిందని దుకాణం యజమాని కొండవార్ రాకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్నిప్రమాదంలో అగ్ని మాపక శాఖ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం... రూ.3లక్షల నగదు,15 తులాల బంగారం కాపాడి యజమానికి అందజేశామన్నారు. ఇందులో లీడింగ్ ఫైర్ మెన్ నర్సింలు, సిబ్బంది రాణ ప్రతాప్, హరీష్, రాజును ప్రజలు అభినందించారు.





# రసాయనిక ఎరువులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సింగల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, బండారు వెంకటరమణ

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ ( శుభోదయం న్యూస్): సి.ఎస్.పురం మండలం ఆర్కేపల్లి గ్రామంలో వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో గౌరవ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆర్.కె.పల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం లో యూరియా మరియు నానో యూరియా మరియు డి.ఏ. పి. పంపిణి కార్యక్రం జరిగింది. ఇందులో భాగంగా సింగల్ విండో చైర్మన్ చెరుకు పల్లి వెంకటరెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బండారు వెంకట రమణ పాల్గొని యూరియా పై వై.సి.పి నాయకులు చెస్తున్నటువంటి ఫేక్ ప్రచారాన్ని నమ్మొద్దని రైతులకి తగినంత యూరియా అందుబాటులో ఉంది అని, రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మరియు ఎరువులులో ఎటువంటి కొరత రాకుండా అన్నివిధాలా ప్రభుత్వం అండగా ఉంటుంది అని తెలియచేయటం జరిగింది. కార్యక్రమం తెలుగు దేశం పార్టీ నాయకులు సుబ్బయ్య, రైతులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావును ఘనంగా సన్మానించి పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు పట్టణ స్థానిక శేషమహల్ ప్రాంగణంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా బొల్లా నరసింహారావు నియమితులైన సందర్భంగా శాలువలతో సత్కరించారు. పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి అదేశాలమేరకు టిడిపి బలోపేతం చేయడానికి తన వంతు బాధ్యతను నిర్వహిస్తానని పేర్కొన్నారు.సన్మాన గ్రహీత మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొల్లా నరసింహరావు మాట్లాడుతూ తన తండ్రి



స్వర్గీయ మాజీ జెడ్పీటీసీ సభ్యులు బొల్లా మాల్యాద్రి చౌదరి గారి అడుగుజాడల్లో పయనిస్తూ, కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహరెడ్డి సూచనలు, సలహాలతో మరియు యన్.డి.ఏ కూటమి నాయకత్వంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో కనిగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్,బిజెపి నాయకులు కోండిశెట్టి రమణయ్య,జనసేన జిల్లా కార్యదర్శి వై. రహిముల్లా మరియు తెలుగుదేశం,బిజెపి, జనసేన, పార్టీల నాయకులు, మహిళ నాయకులు హాజరయ్యారు

# చైర్మన్ నెంబర్లతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, (శుభోదయం న్యూస్): బాపట్ల పట్టణంలో పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం చైర్మెన్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించిన బాపట్ల బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . అనంతరం తూర్పు సత్రం తరుపున విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. తూర్పు సత్రం కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన సభ్యుల వివరాలు :– చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి,డి.శిరీష, ఆవుల వెంకటసుబ్బమ్మ, ఎన్ రమాదేవి, పులివర్తి కిరణ్, పంచాజ్ఞుల రుక్మిణి, దేవరకొండ చెన్నకేశవులు, శిఖరం శ్రీను, కే కిరణ్. ఈ కార్యక్రమంలో బావుడా



చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేనా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వర్లు, బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్, కర్లపాలెం జనసేన పార్టీ అధ్యక్షుడు,గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసైనికులు అంజనేష్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీపీఎస్సీని ప్రక్షాళన చేయాలి

### -టివియువి రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్

మంచిర్యాల జిల్లా, (శుభోదయం న్యూస్) : మందమర్రి మండల కేంద్రంలో ఈరోజు తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక (టివియువి) ఆధ్వర్యంలో టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి, గ్రూప్ వన్ పరీక్షను తిరిగి మరల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ టీజీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందని కాబట్టి టీజీపీఎస్సీ బోర్డులోని సభ్యులను తక్షణమే తొలగించి టీజీపీఎస్సీ ని ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. లక్షల మంది విద్యార్థులు సంవత్సరాల తరబడి కోచింగ్ ల కోసం అప్పులు చేసి పరీక్షలకు సన్నద్ధమైతే టీజీపీఎస్సీ బోర్డు నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లే విధంగా వ్యవహరించడం సిగ్గు చేటు అని అన్నారు. గ్రూప్ 1 పరీక్ష నిర్వహణలో తప్పులు జరిగాయని గౌరవ హైకోర్టు గత పరీక్షలను రద్దు చేయడం గాని లేదా పునర్ మూల్యాంకనం గాని చేయాలని చెప్పినా సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును పై బెంచీ లో సవాలు చేస్తామని చెప్పి టీజీపీఎస్సీ చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. టీజీపీఎస్సీ తన పద్ధతినీ మార్చుకొని



మరల నోటిఫికేషన్ వేసి పరీక్షలు నిర్వహించాలని నిరుద్యోగుల పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల కాంగ్రెస్ ప్రభుత్వం మరియు టీజీపీఎస్సీ బోర్డు నిరుద్యోగుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యశ్ కుమార్, నిపూర్ రాజు, విష్ణు, శివ, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రైవేటు స్కూళ్ల పర్మిషన్ పై ఆర్టిఐ ద్వారా సమాచారం కొరకు వినతి

**నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్**

రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): గోదావరిఖని పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలు అనుమతి నియమాలు, మార్గదర్శకాలు ఏంటి? అని వివరాల కోసం నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ రామగుండం ఎంఈఓకు ఆర్టీఐ పిటిషన్ అందించారు. ఈ మేరకు మంగళవారం తన కార్యాలయంలో కలిసి ఆర్టీఐ ద్వారా వివిధ ప్రశ్నలకు సంబంధించిన వివరాల కోసం ఆర్టీఐ దరఖాస్తు చేసినట్లు పేర్కొన్నారు. బడిలో ఏ వసతులు, క్లాసులో ఎంత మంది విద్యార్థుల సంఖ్య ఉండాలి, క్రీడా మైదానాలకు కావలసిన స్థలం ఎంత, ఫైర్ సేఫ్టీ పరికరాలు ఏ స్థాయిలో ఉండాలి, ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఫీజులు ఎంత చెల్లించాలి, డైనింగ్ హాల్, టాయిలెట్స్ ఏ సైజులో ఉండాలి, పాఠశాల సమయం ఎన్ని గంటలు నిర్వహించాలి అని ఆర్టీఐ పిటిషనులో కోరినట్లు తెలిపారు. అలాగే గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని అనుమతులు లేని స్కూళ్లను సీజ్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలలను నెలకి ఒకసారి తనిఖీ చేసి నియమ నిబంధనలను కఠిన తరం చేయాలి అని డిమాండ్ చేశారు. లేనియెడల ఇప్పటికి మూడు సార్లు సమాచార చట్టం కింద అడిగినప్పటికీ స్కూల్ యజమాన్యం సంబంధిత అధికారులు నిమ్మకు నీరు పట్టినట్టున్నారు. దీనికి తగిన సమాచారం ఇవ్వని ఎడల సమాచార హక్కు చట్టం కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎంఈఓ జింక మల్లేష్ దీనిపై త్వరలోనే తప్పకుండా సమాచారం అందించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# నేడు గద్వాల్ జిల్లాకు కేటీఆర్ రాక!!

**-బీఅర్ఎస్ లో చేరేందుకు క్యూకట్టిన నేతలు**



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : నేడు గద్వాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలోనిర్వహించే గద్వాల గర్జన భారీ బహిరంగ సభ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ (కేటీఆర్) ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొననున్నారు. ఇదే వేదికగా కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీల నుండి పలువురు ముఖ్య నేతలతో పాటు ఆయా మండలాల జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు పెద్దఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరికకు రంగం సిద్ధం చేసుకున్నారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరగబోయే గద్వాల గర్జన భారీ బహిరంగ సభకు విచ్చేయుచున్న బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రధాన రోడ్డు మార్గాల ద్వారా భారీ కాన్వాయ్ లతో పాటు రోడ్ షో ద్వారా బహిరంగ సభ స్థలానికి చేరుకుంటారు. అనంతరం గద్వాల్ లో జరుగుతున్న రాజకీయాల తీరును ప్రజలకు వివరించనున్నారు!!

# గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-నక్క రవి కేటి దొడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు**



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) :
గద్వాల గర్జన భారీ బహిరంగ సభకు ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల నక్క రవి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా నక్క రవి మాట్లాడుతూ : కేటి దొడ్డి మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి రేపు అనగా శనివారం రోజు జరగబోయే గర్జన సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు అనంతరం కేటీఆర్ సభతో గద్వాలలో వచ్చే స్థానిక ఎన్నికలలో పార్టీ విజయానికి ఎంతో ఉపయోగపడుతుంది అని మండల బిఆర్ ఎస్ సీనియర్ నాయకుడు నక్క రవి అన్నారు.

# ప్రైవేట్ స్కూల్ ఆటో బోల్తా..

**-భయాందోళనకు గురైన విద్యార్థులు**

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : మండలపరిధిలోని ఆరగిద్ద జ్ఞానసరస్వతీస్కూల్ ఆటో అదుపు తప్పి వ్యవసాయ పొలంలోకి దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని, సల్కాపురం గ్రామంలో ఆరగిద్ద జ్ఞాన సరస్వతి స్కూల్ ఆటో బోల్తా పడింది. ఈ ఘటనలో దాదాపు 20 మంది విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. విద్యార్థులు భయానికి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలో కాసులకు కక్కుర్తి పడి అన్ని ప్రైవేట్ స్కూల్స్ నడుపుతున్నారని జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సంఘటన పై స్థానిక ఎస్సై కె.టి మల్లేష్ సమాచారం మేరకు యాజమాన్యంపై డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.



# వేతనాలు పెంచాలని అడిగితే అక్రమ అరెస్టులు చేస్తారా?

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్**



గోదావరిఖని టౌన్, రిపోర్టర్– (శుభోదయం న్యూస్):తేదీ 12:09:2025 నాడు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ప్రజా భవన్ కు వెళ్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ నేతలను సింగరేణి వ్యాప్తంగా అక్రమ అరెస్టులకు పాల్పడడాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ,ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టి యు సి ఐ తీవ్రంగా ఖండిస్తున్నది. గోదావరిఖనిలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల రమేష్ టి యు సి ఐ జిల్లా కార్యదర్శి ఈసంపల్లి రాజేందర్, జిల్లా నాయకులు మాట్ల సమ్మయ్య, తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం టి సి కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయకులు బూడిద లింగయ్య లతోపాటు తదితరులను అక్రమ అరెస్టులకు పాల్పడడం ప్రభుత్వానికే చెల్లింది. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు పెంచలేదు. 17 నెలల కాలం గడిచినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ వేతనాలు పెంచలేదు. అధికారంలోకి వస్తే నెల రోజుల్లో వేతనాలు పెంచుతానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాటికీ వేతనాలు పెంచకపోవడం దుర్మార్గం. వ్యక్తిగత దరఖాస్తులతో



వేతనాలు పెంచాలని ప్రజాభవన్ కి వెళ్తున్న జాయింట్ యాక్షన్ కమిటీ నేతలను కార్మికులను భవన్ కు వెళ్లకుండా అక్రమ అరెస్టులు చేయడానికి ప్రజలు ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ప్రజా పాలన కొనసాగిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇదేనా ప్రజాపాలన అని ప్రశ్నిస్తున్నాం. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని చట్టబద్ధహక్కులు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం

# కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల బ్రతుకులు అయోమయం

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**

గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. అనంతరం గుమ్మడిదల ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించగా, ఆటో యజమానులు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.
ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి పూర్తిగా అయోమయంగా మారిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో పాటు ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు జీతం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, నేటివరకు అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కూలీలు, కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, డ్రైవర్లు సంఘటితంగా ముందడుగు వేస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుంటాయని ఆయన పిలుపునిచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించేందుకు బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు,



నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి,తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, రుక్మారెడ్డి,ఆంజనేయులు, గోపాల్,మురళి,ప్రకాష్, గణేష్,చక్రపాణి, రమేష్, ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్ లక్ష్మీపతి, శివ, రమేష్, దయానంద్, స్థానిక నాయకులు, ఆటో యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# గంజాయి సాగు 147 మొక్కల స్వాధీనం ఎక్సైజ్ శాఖ



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 12 (శుభోదయం న్యూస్)కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని హంగర్గా గ్రామ శివారులో గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం మేరకు బిచ్కుంద ఎక్సైజ్ శాఖ అధికారులు జుక్కల్ రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి శుక్రవారం రైతు వీరేశం సోయా, కంది పంటలో గంజాయిని అంతర్ పంటగా సాగు చేస్తున్నారని చెప్పారు. పొలంలో దాడులు నిర్వహించగా మొత్తం 147 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని పొలం యజమానిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ ఒక ప్రకటనల తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ తహసిల్దార్ మారుతి, ఆర్ ఐ రామ్ పటేల్,ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల సంక్షేమమే బిజెపి లక్ష్యం

జిన్నారం: (శుభోదయం న్యూస్)
జిన్నారం మున్సిపల్ కేంద్రంలో సేవా పక్షం కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సేవా పక్వాడ్ కార్యక్రమాని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు.ఈ సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ,ప్రధాని మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు.సేవా పక్షంతో పనిచేయాలని ప్రజలకు ఉపయోగపడే పనులు నిరంతరం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు తీర్చాలని ప్రజలతో మమేకమై ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సెప్టెంబర్ 17 తేదీన జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు మంచి సేవ భావంతో రక్తదానం చేయాలని సూచించారు.ప్రజల సంక్షేమమే బిజెపి లక్ష్యమని, సేవ పక్షం కార్యక్రమాల ద్వారా ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, శంషాబాద్ రాజు,వంగేటి రాజిరెడ్డి, పూడూరి సుధాకర్, జిన్నారం బిజెపి శక్తి కేంద్రం ఇంచార్జ్ దేవుని గారి రాములు, మాణిక్యం ,రమణ సింగ్,గుమ్మడిదల మండల అధ్యక్షులు ఐలేష్,గోవర్ధన్ రెడ్డి,మద్దూరి రాజు,నల్లగండ్ల అశోక్ కుమార్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన లక్ష్యం లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.
గురువారం సాయంత్రం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, కాంట్రాక్టర్లతో భారతి నగర్, పటాన్చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు డివిజన్లో పరిధిలో చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.
ప్రధానంగా సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, కమ్యూనిటీ హాళ్లు, ప్రహరీ గోడలు, స్మశాన వాటికలో అభివృద్ధి పనులు, సామాజిక ఫంక్షన్ హాళ్లు, పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.
అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేస్తున్నప్పటికీ పలు అభివృద్ధి పనుల్లో వేగం మందగించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్లు సమన్వయం చేసుకుంటేనే సత్ఫలితాలు సాధిస్తామని సూచించారు. నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి పనులు పూర్తిచేస్తేనే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలియాలంటే నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశించారు.
నిధుల విడుదల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని వస్తే ప్రభుత్వంతో చర్చించి వెంటనే మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు..
అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడొద్దు అని నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టకపోతే సంబంధిత ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టడంతో పాటు అధికారులు సైతం కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.
నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులకు సంబంధించి నివేదికలు అందిస్తే ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు. అభివృద్ధి పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు చేయనున్నట్లు తెలిపారు.
ఈ సమావేశంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, ఏఈలు శివకుమార్, ఫైజన్, దివ్య తేజ, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.



# షేర్ గల్లి బోర్డును ప్రారంభించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 12: ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ హాస్మంత్ పెట్ లోని ఆదివారం నిర్వహించే జష్నే మిలాద్ నబి ర్యాలీ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని, కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మైనార్టీ నాయకులకు సూచించారు. అస్మంత్ లోని మైనారిటీ యువ నాయకుడు ఆల్తాఫ్ రాజా ఆధ్వర్యంలో హాస్మంత్ పేట్ లోని, నూతనంగా ఏర్పాటు చేసిన షేర్ గల్లి సూచిక బోర్డు కార్యక్రమానికి, స్థానిక కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఆల్తాఫ్ రాజా, మైనారిటీ నాయకులు, ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... గత మూడు దశాబ్దాలకు పైగా ముస్లిం బస్తీలలోకెల్లా పాత బస్తి షేర్ గల్లీని, నూతనంగా షేర్ గల్లి సూచిక బోర్డు



ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముందస్తుగా ముస్లిం మైనారిటీ మత పెద్దలకు మిలన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మక్కల నర్సింగ్ రావు, సయ్యద్ ఇజాజ్ భాయ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్ బాయ్, జనరల్ సెక్రెటరీ మేకల హరినాథ్, డివిజన్ బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్రి యాదగిరి, మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఝాన్సీలింగాపూర్‌లో టార్పాన్లను అందజేసిన సానీక్ష,ఇక్షణ ఫౌండేషన్

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 12:- మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన తుడుం జీవన్ కుమార్ కుటుంబం ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఇల్లు కూలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.నిన్న గురువారం రాత్రి మరోసారి వర్షం కురవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న సానీక్ష ఫౌండేషన్ పేద కుటుంబం పరిస్థితిని గమనించిన ఫౌండేషన్ అధ్యక్షుడు శివ తక్షణమే స్పందించారు.కుటుంబ అవసరాలపై స్థానికులు సమాచారం అందించగా,శివ స్వయంగా ముందుకు వచ్చి సహాయం కల్పించే ప్రయత్నం ప్రారంభించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన దాతలు రాజశేఖర్ రెడ్డి,మేఘన నందూరి ఇక్షణ ఫౌండేషన్ సానుభూతితో స్పందించారు.వారి సహకారంతో శుక్రవారం టార్పన్లను బాధిత కుటుంబానికి అందజేశారు.గ్రామ



ప్రజలు మాట్లాడుతూ ఈ సహాయం పేదలకు నిజంగా అండగా ఉండి ఇలాంటి సమయంలో దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షుడు శివతో పాటు కాంగ్రెస్ యువ నాయకుడు నవీన్ రెడ్డి, సభ్యులు శ్రీకాంత్,బాధితుడు తుడుం జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కారులో వెంబడించి కారం చల్లి, రాయితో దాడి - 40 లక్షల దోపిడీ

## నేరస్థుల కారు కొత్తపల్లి వద్ద బోల్తా - డబ్బులతో పరారైయ్యారు

శుభోదయం ప్రతినిధి ప్రవీణ్, శంకర్ పల్లి: హైదరాబాద్‌కు చెందిన వ్యాపారి రాకేష్ అగర్వాల్‌కు చెందిన 40 లక్షల రూపాయలు శుక్రవారం మధ్యాహ్నం దుండగులు దోపిడీకి గురయ్యాయని శంకర్పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వ్యాపార లావాదేవీల కోసం వికారాబాద్ వెళ్ళిన సాయిబాబా, మణి అనే ఉద్యోగులు మధ్యాహ్నం 12:30 నుండి 1 గంట మధ్య డబ్బులు తీసుకుని కారులో తిరుగు ప్రయాణం అయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో ముందుగా ప్లాన్ చేసిన దుండగులు షిఫ్ట్ డిజైర్ కారులో వెంబడించి బాధితుల వాహనాన్ని అడ్డగట్టారు. మాస్కులు ధరించిన ముగ్గురు నేరస్థులు డ్రైవర్ కళ్లలో కారం చల్లి, వెనుక సీటులో కూర్చున్న సాయిబాబాపై రాయితో దాడి చేశారు. డ్రైవర్‌ను కూడా గాయపరచి, 40 లక్షల రూపాయలున్న బ్యాగ్‌ను దోచుకున్నారు. తరువాత పారిపోతున్న క్రమంలో కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల వాహనం అదుపుతప్పి కల్వర్ట్‌ను ఢీకొని బోల్తా పడింది. వెంటనే నేరస్థులు వాహనాన్ని అక్కడే వదిలి డబ్బులతో పరారయ్యారు. శబ్దం విన్న గ్రామస్తులు అక్కడికి చేరుకొని



పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీమ్, ఫింగర్ ప్రింట్స్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరించారు. వాహనంలో దుండగులకు చెందిన కొన్ని వస్తువులు, కొంత నగదు లభించగా వాటిని సీజ్ చేశారు. సిసిఎస్, %ూూ% బృందాలతో కలిసి నేరస్థుల కోసం 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని శంకర్‌పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిందితులు వికారాబాద్ నుంచే బాధితులను వెంబడించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు.

# కరేడులో జులై 4న జరిగిన గ్రామ సభలో చేసిన తీర్మానాన్ని అమలు చేయాలి

ఉలవపాడు, సెప్టెంబర్ :-11

ఇండోసోల్ కు మా భూములు ఇవ్వం- మా గ్రామాన్ని ఖాళీ చేయం అని కరేడు ఉప్పరపాలెం గ్రామ దళితులు ఈరోజు కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ గారికి వినతి పత్రం సమర్పించారు.దళిత కాలనీవాసులు, మహిళలు ఈ సందర్భంగా తమ గోడును సబ్ కలెక్టర్ కి తెలిపారు.

మార్చి 25, 2025 న జీవో నంబర్ 43 ద్వారా మా కరేడు పంచాయితీలో 8348 ఎకరాల భూములను, జూన్ 21, 2025 న ఉప్పరపాలెం దళిత కాలనీ, రామకృష్ణాపురం పొట్టేనుగుంట గిరిజన సంఘాలను ఖాళీ చేయాలని నోటిఫికేషన్ ఇచ్చారు. దీనిని మేమంతా వ్యతిరేఖిస్తున్నాము. "మా భూములు మా ఇళ్ళు ఇండోసోల్ కి ఇవ్వము" అని జూల్ 4, 2025 న జరిగిన గ్రామ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసింది. దీనికి వ్యతిరేఖంగా కరేడు పంచాయితీ కార్యదర్శి తమ సచివాలయ సిబ్బందితో మా మూడు గ్రామాలు వచ్చి ఇంటింటి సర్వే చేయడం, ఇంటి కొలతలు అకౌంట్ నంబర్ వివరాలతో పాటు సంతకాలు కూడా తీసుకోవడం చేస్తున్నారు. "ఇండోసోల్ కు ఇళ్ళు ఇవ్వకపోతే బలవంతంగా అయినా తీసుకుంటారు. ఇవ్వని వారి ఇళు ్ళ జెసిబితో కూలదోస్తారు ఇవ్వని వారిపై పోలీస్ కేసులు పెడతారు." అని మా గ్రామంలో వచ్చిన బెదిరిస్తున్నారు. మా గ్రామానికి చెందిన చాలా మంది విద్యా ఉద్యోగాల నిమిత్తం ఇతర ప్రాంతాలలో ఉండడం మేము లేని సమయంలో తల్లిదండ్రులను బయపెట్టి బలవంతంగా సర్వే చేయడం అన్యాయం.

కలెక్టర్ గారికి మేము తెలియజేసిన విన్నపాలు : 1. ఇండోసోల్ కు మా ఇళ్ళు భూములు ఇవ్వము. మా గ్రామం ఎట్టిపరిస్థితులల్లో ఖాళీ చేయము.

2.ఇండోసోల్ కొరకు మా గ్రామాన్ని తరలించేందు ఎటువంటి అధికారిక చర్యలు మా గ్రామంలో చేపట్టరాదు.

3.మేము ఇండోసోల్ కు పరిశ్రమ ఏర్పాటుకు అబివృద్ధికి వ్యతిరేఖం కాదు. అబివృద్ధి పేరుతో అబివృద్ధి చెందిన పచ్చిని మా కరేడు గ్రామాన్ని విచ్చిన్నం చేయడాన్ని వ్యతిరేఖిస్తున్నాము. కనుక పంటలు పండని బీడు భూములు జిల్లాలో వేల ఎకరాలు ఉన్నాయి. అక్కడ ఈ ఇండోసోల్ నిర్మించి మా కరేడు గ్రామాన్ని ఇక్కడ ఉన్న పచ్చని పర్యావరణాన్ని, మా సంతోషకరమైన జీవన విదానాన్ని ఇలాగే ఉచాలి.

4.మా గ్రామంలో ఉన్న 30యాక్ట్ ను, రైతులు ప్రజలపై మరియు మాకు మద్దతు తెలిపిన ప్రజా సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉప్పరపాలెం గ్రామస్తులు గంజి చిన కోటేశ్వరరావు, గంజి ప్రసాద్, గంజి అభిషేక్, గంజి శ్రీను, కొట్టే మాలకొండయ్య, గంజి రమణమ్మ, పిచ్చమ్మ, తోపాటు ప్రజా సంఘాల నాయకులు జీవీబీ కుమార్, జి వెంకటేశ్వర్లు,వీసం. విజయ్,సిఎస్ సాగర్, ఆర్ మోహన్,కే నాంచార్లు, ఎం సుభాను ఉన్నారు. ఉప్పరపాలెం దళితులకు, కరేడు రామకృష్ణాపురం గిరిజనులు కత్తి కొండయ్య, యేసు రాణి, సురేంద్ర, శిరీష,అర్చన తదితరులు సంఘీభావం తెలిపారు



# అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ధర్నా

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):12.09.2025న అఖిల్ భారతీయ ఖధాన్ మజ్దూర్ సంఘ్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ ఆఫీస్ ల ముందు ఏధర్నాఏ నిర్వాహణలో బాగ%శీ%గా మన సింగరేణిలో కూడా సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ను రామగుండం 1 ఎరియా జీఎం ఆఫీస్ ముందు పై డిమాండ్లు కోరకు ఏధర్నాఏ ఆర్ జి -1 కార్యదర్శి సాయవేణి సతీష్ అద్వర్యంలో జరిగినాఈ ధర్నా లో ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగ పాణి ముఖ్య వక్తగా పాలుగొనగా, వీరితో పాటు, డివిజన్ కమిటీ సభ్యులు , మేడా రామ్మూర్తి, గంగిసెట్టి నరసింహులు, సంగని సాంబయ్య, జంగం తిరుపతి, రాజశేఖర్,పిట్ సెక్రటరీలు పల్లె శ్రీనివాస్, థాట్ల లఖ్మయ్య ,పెంచల వెంకటస్వామి,తుమ్మ గట్టయ్య పోతవేనిభాస్కర్, పుప్పల నాగేంద్రప్రసాద్, చెన్నా సతీష్ పోరండ్ల వెంకటేస్, నవీన్, వంశీ,నరసింహులు, వీరేశం, నరెడ్ల వెంకటేష్,భాస్కర్ నాయక్, దినేష్ నాయక్,రవి నాయక్, తిరుపతి నాయక్, రమేష్, గాంధీ నాయక్, ఎల్లయ్య, రాజ్ కుమార్, సాయి మనీష్, చీక్ట మల్లేష్, రాజేష్, శ్రావణ్ కుమార్, రాకేష్.వీరితో పాటు సుమారు 50 మంది కార్యకర్తలు పాలుగొన్నారు.

# మంత్రి సీతక్కకు లంబాడి హక్కుల పోరాట సమితి నాయకుల ఆహ్వానం



జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్:సెప్టెంబర్ 12(శుభోదయం న్యూస్):

హైదరాబాద్ లో రాష్ట్రమంత్రివర్యులు సీతక్క నివాసంలో జుక్కల్ నియోజకవర్గ లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు శుక్రవారం కలిశారు. లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో చలో జుక్కల్ కార్యక్రమాన్ని ఈనెల 21న నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. దీని ముఖ్య ఉద్దేశం గోర్ ధర్మ సమాజ్ పరిరక్షణకై అందరు కట్టుబాటు ఉండాలనిఅదేవిధంగా భారత రాజ్యాంగంలో 8 వ షెడ్యూల్లో గోర్ బోలి భాషను చేర్చాలని మంత్రి సీతక్కను కోరారు. జుక్కల్లో సభనిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా రావాలని రాష్ట్ర మంత్రివర్యులు సీతక్కకు ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే గిరిజన కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ కూడా ఆహ్వానం పత్రిక ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ) మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ సేట్కర్, స్థానిక జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు తదితర నాయకులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ జాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాత్రోత్ బద్రి నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి జాదవ్, ఎల్లారెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ బానోత్ మదన్లాల్, జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జి రవీందర్ నాయక్, బాన్సువాడ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ రాథోడ్, రాజారాం, రాజేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు

# దమ్ముంటే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వారు రాజీనామా చేసి ఎన్నికలకు రావాలి

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 12: బిఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేయకపోవడం దుర్మార్గమని, దమ్ము ధైర్యం ఉంటే రాజీనామా చేసి ఎన్నికలకు రావాలని, కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సవాలు విసిరారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని నూతనంగా నిర్మించిన ఇఫ్తితాహ్ ఇ మార్కాజ్ ఇ అహ్లేసున్నత్ బర్కత్



ఇ రజా మదర్స భవనాన్ని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తో కలిసి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బోయిన్ పల్లి డివిజన్ ను గత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఇందులో భాగంగానే హస్మంత్ పేట్ బోయిన్ చెరువు అభివృద్ధి, ఈ ప్రాంతం వర్షాలు వచ్చినప్పుడు మునగకుండా కల్వర్టు నిర్మాణం, రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పెండింగ్ పనులు కూడా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, సీనియర్ నాయకులు కర్రీ జంగయ్య, మక్కాల నర్సింగరావు, ఇజాజ్, హరినాథ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, పోచయ్య, బలవంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# శంకర్‌పల్లి రేవతి హై స్కూల్ లో ఘనంగా హిందీ దివస్

శుభోదయం ప్రతినిధి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 12: శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ లో శుక్రవారం హిందీ దివస్ ను ఘనంగా జరుపుకున్నారు. హిందీ భాషను సెప్టెంబర్ 14వ తేదిన మన దేశ రాజ్యాంగం 1949 సెప్టెంబర్ 14వ రోజున హిందీ అధికార భాషగా గుర్తించిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రార్థనా గేయాలను హిందీలో ఆలపించారు. హిందీ టీచర్లు విద్యార్థులకు హిందీలో సందేశాలు ఇచ్చారు. విద్యార్థులకు పద్య పఠనాలు, కథలు చెప్పడం, నాటకాలు ప్రదర్శించడం, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు హిందీలో ప్రతిభ పోటీలు నిర్వహించి కరస్పాండెంట్ శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ పావని, ప్రిన్సిపాల్ విజయ్ శేఖర్, ఇన్చార్జి అర్చన పాల్గొన్నారు.





# డ్రోన్ స్ప్రేయింగ్‌తో అధిక మేలు..

కడియం జేగురుపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతులకు వేప పిండి చాప బెల్లం, పాల ఇంగువ కలిపిన సేంద్రియ కషాయాలను రైతులకు డ్రోన్ ద్వారా పిచికారి నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పియన్ఎఫ్ జిల్లా అధికారి తాతారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు మేలు చేసే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకొస్తూ ముఖ్యంగా డ్రోన్ ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఫలితాలను సాధించాలని లక్ష్యంతో క్రిమి సంహారక మందులు తగ్గిస్తూ సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ కషాయాలను తమ వ్యవసాయం లో వినియోగిస్తూ రైతులకు అధిక దిగుబడులు సంపాదించే విధంగా తమ వంతు కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగా కడియం మండలం జేగురుపాడు, మాధవ రాయుడుపాలెం , మురమండ, గ్రామంలో సుమారు 50 ఎకరాల వరి పొలాలకు తమ సిబ్బంది ద్వారా కషాయాలను డ్రోన్ ద్వారా గురువారం స్ప్రే చేయడం జరిగిందని, దీని ద్వారా రైతులకు తక్కువ ఖర్చు, ఆదాయంతో పాటు సమయం కూడా వృధా అవ్వకుండా కేవలం ఎకరానికి ఐదు నిమిషాలలో ఈ డ్రోన్ స్ప్రేయింగ్ తో రైతులకు మేలు జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ తాము వ్యవసాయ క్షేత్రాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని తాతారావు రైతులని కోరారు. ప్రస్తుత కాలంలో క్రిమిసంహారక మందులు వాడడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వాటిని తగ్గించాలంటే కేవలం సేంద్రీయ పద్ధతులు ద్వారా మాత్రమే వ్యవసాయం చేసి మేలైన ఆహార పదార్థాలు పండించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ ఎంటి దుర్గ, ఎల్ టూలు వెంకటరమణ, ప్రసాద్, ఐ సి ఆర్ పి లు దొరబాబు రత్నబాబు దుర్గాప్రకాష్ వెంకటలక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వృక్షో రక్షితి రక్షితః

## పర్యావరణ సహితంగా జీవిద్దాం- ప్రకృతిని ప్రేమిద్దాం

## ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి

కందుకూరు,

వృక్షాలను, ప్రకృతిని పరిరక్షించుకోవడం వల్ల మానవజాతి సుభిక్షంగా ఉంటుందని, టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి అన్నారు. గురువారం జాతీయ అరణ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ వృక్షో రక్షితి రక్షితః అనే సూక్తిని ఆచరించాలన్నారు. మానవుని విచక్షణారహిత పర్యావరణ విధ్వంస ఫలితమే, ప్రకృతి కన్నెర్ర చేయడానికి ప్రబల కారణమని షేక్ నాగూర్ వలి తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. హజరత్తయ్య విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పేదరికం లేని సమాజ నిర్మాణమే

# కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-మీకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అందుబాటులో నేనుంటాను.. ఎమ్మెల్యే ఇంటూరి**

**-25 లక్షల రూపాయల నిధులతో నూతన సి.సి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం.**







ఉలవపాడు,

రాష్ట్రంలో పేదరికం లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.గురువారం ఉదయం ఉలవపాడు మండలం, కరేడు పంచాయతీ పరిధిలోని బట్టి సోమయ్యపాలెం మరియు అలగాయపాలెం గ్రామాలలో, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరేడు పంచాయతీ అభివృద్ధి చేయటం తన వంతు బాధ్యతగా నిర్వహిస్తానని, కరేడు పంచాయతీ ప్రజలు తనను మంచి మెజారిటీతో ఆశీర్వదించాలని వారి రుణం ఎప్పటికీ మర్చిపోలేనని ఎమ్మెల్యే తెలియజేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నం చేసినప్పటికీ ఇప్పుడు అనుభవజ్ఞులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు..గత సంవత్సరం మన పార్లమెంటు సభ్యులు పెద్దలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిధులతో సి.సి రోడ్డు నిర్మించామని, రాష్ట్రంలో



గత సార్వత్రిక ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని ముఖ్యంగా మహిళలకు దీపం పథకం ద్వారా సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఉచితంగా అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది చదువుకునేందుకు నిధులను విడుదల చేసామని, ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించామని తెలిపారు..

రాష్ట్ర యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నారని, దేశంలోని ఐటీ కంపెనీలను ఆంధ్ర రాష్ట్రం వైపు తీసుకొచ్చి రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు..గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పెన్షన్లను 1000 పెంచడానికి 5 సంవత్సరాల కాలం పట్టిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు శాశ్వతంగా వైకల్యం కలిగిన వారికి 15 వేల



రూపాయలను అందిస్తున్నారని తెలిపారు... గతంలో భర్త పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన తర్వాత నెల రోజుల్లో తిరిగి పెన్షన్ అందిస్తున్న ఘనత నారా చంద్రబాబు నాయుడుదని తెలిపారు. ముందుగా స్థానిక దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ప్రజలతో కలిసి పాల్గొన్నారు... ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు మహిళలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాం, పార్టీ నాయకులు పోలుబోయిన శ్రీనివాసులు, మెట్ట శ్రీనివాసులు రెడ్డి, రాంబాబు, కోటంగారి బాలమురళి, జెట్టి సుబ్బరామిరెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడి శీను, పెల్లేటి వెంకటరామిరెడ్డి, ద్వారం తిరుమలరెడ్డి, వాయల శ్రీను, జాలమ్మ, పోలిశెట్టి పెనుగొండయ్య, కత్తి శివ, చిట్ట శివకుమారి, రమణ, మల్లవరపు వెంకటరావు, తేజ మరియు అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు మండల ముఖ్య నేతలు మహిళలు, పాల్గొన్నారు...

# జనార్ధన స్వామి ఆలయానికి రూ.24 వేల విలువైన మైక్ సెట్ బహుకరణ



ఆలమూరు, : నారద మహర్షి ప్రతిష్టించి, నవ జనార్ధన ఆలయాల్లో నాలుగవ ఆలయమైన మండల కేంద్రమైన ఆలమూరులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయానికి ఆలమూరుకు చెందిన వెత్సా జవహర్ లాల్ నెహ్రూ, వీర వెంకట నాగలక్ష్మి దంపతులు రూ.24 వేల విలువైన మైక్ సెట్ ను గురువారం బహుకరించారు. దాతలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ధర్మకర్తలు ద్విభాష్యం సత్యలక్ష్మి, చిన్నం సుబ్బలక్ష్మి, బొబ్బా రాంబాబు, కట్టా శ్రీనివాస్, అయినవిల్లి వీర వెంకట సత్యనారాయణ, సబ్బవరపు రామయ్యమ్మ, కొప్పాటి జయబాబు, దారా దుర్గాభవాని, భజన మండలి సభ్యులు చేకూరి పద్మ, ఖండవిల్లి కృష్ణ ప్రియ, కార్యనిర్వహణ అధికారి బి నరేంద్ర కుమార్, దేవస్థానం సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## నేపాల్ నుంచి తెలుగువారిని రక్షించడంలో

# నారా లోకేష్ పాత్ర అపూర్వం

## - కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి

నేపాల్‌లో జరుగుతున్న అల్లర్ల కారణంగా చిక్కుకుపోయిన తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు రప్పించడంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాత్ర అపూర్వమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కొనియాడారు.గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేపాల్‌లో జరుగుతున్న మారణహోమంలో తెలుగువారు ఉన్నారని తెలిసిన వెంటనే లోకేష్ ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా స్పందించి, అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని నేరుగా అమరావతిలోని సచివాలయానికి చేరుకున్నారని ఎమ్మెల్యే వివరించారు.రియల్టైమ్ గవర్నెన్స్ సెంటర్‌ను వార్ రూమ్ గా మార్చి సహాయక చర్యలను సమన్వయం చేసిన లోకేష్ , బాధితులతో నేరుగా మాట్లాడి వారికి ధైర్యం చెప్పారని ఆయన తెలిపారు. ఎక్కడ చిక్కుకుపోయారో వారి లొకేషన్ కోఆర్డినేట్లు, మ్యాప్‌లు సిద్ధం చేయించి, ఢిల్లీలోని ఏపీ భవనంలో అత్యవసర హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయడం, చిక్కుకున్న వారికి ఆహారం, నీరు, వసతి సదుపాయాలను కల్పించేలా కృషి చేశారని గుర్తుచేశారు. ఈ చర్యలతో మానవతా విలువలను నిలబెట్టిన లోకేష్ , కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేస్తూ సుమారు 215 మంది తెలుగువారిని సురక్షితంగా రక్షించడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎప్పుడైనా తెలుగువారికి అపద కలిగితే ముందుండి సాయం చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మరోసారి నిరూపించారన్నారు. జూన్ 2025లో కంబోడియాలో మోసపూరిత ఉద్యోగ ఆఫర్లకు బలైన తెలుగు యువకులను రక్షించడంలోనూ లోకేష్ ముందుండి కృషి చేశారన్నారు. ఇప్పుడు నేపాల్‌లో చిక్కుకున్న వారిని రక్షించడంలోనూ అదే తపనతో ముందుకు వచ్చారన్నారు. కానీ, ఈ సున్నితమైన సమయంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుంచి మాత్రం కనీస స్పందన కూడా రాలేదని, మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిన సందర్భంలో నిర్లక్ష్యం ప్రదర్శించారని విమర్శించారు. గతంలో ఉత్తరాఖండ్ వరదల్లో చిక్కుకున్న వారిని, గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడిన వారిని స్వదేశానికి రప్పించడంలోనూ చంద్రబాబునాయుడు కీలకపాత్ర పోషించారని, ఇప్పుడు అదే సంప్రదాయాన్ని లోకేష్



కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేపాల్‌లో ఆపదలో చిక్కుకున్న ఒక్కో తెలుగు వ్యక్తిని సురక్షితంగా స్వదేశానికి చేర్చడంలో లోకేష్ కృషి విశేషమని, ఈ ఘటనతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి మరోసారి భరోసా కలిగిందని ఎమ్మెల్యే తెలిపారు

# “అలముకున్న నిర్లక్ష్యం”.. ఈవేళ వార్తకు స్పందించిన ఎలక్ట్రికల్ సిబ్బంది..

కడియం

కడియం... మండలంలోని వివిధ గ్రామాల్లో పలుచోట్ల విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అలాగే అనేక చోట్ల విద్యుత్ స్తంభాలు తుప్పలు, పొదలు, పాదులు, తీగలు మాటున ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి.మండలంలోని జేగురుపాడు గ్రామంలో ప్రధాన రహదారి చెంతన విద్యుత్ స్తంభాన్ని పాదులు, తీగలు పూర్తిగా అల్లు కోవడంతో ప్రమాదకరంగా దర్శనమిస్తూ విద్యుత్ శాఖ సిబ్బంది నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా దర్శనమిస్తుంది. అనే అంశాన్ని ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మండలంలోని ప్రమాదభరతంగా దర్శనం ఇస్తున్న కరెంటు తీగలను తుప్పలను, సరిచేసిన సిబ్బంది.



# కుప్పంలో ఎంపీ మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు.

కుప్పం,సెప్టెంబర్ 11

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తనయుడు రాజంపేట పార్లమెంటు సభ్యుడు మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను కుప్పంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం కుప్పం ప్యాలెస్ రోడ్ లోని శాసనమండలి సభ్యులు కె. ఆర్. జె. భరత్ కార్యాలయంలో ఎంపీ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఎమ్మెల్సీ భరత్, కుప్పం అర్బన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హాఫీజ్ కేక్ కట్ చేసి అభిమానులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కుప్పం టౌన్ బ్యాంక్ చైర్మన్ భాగ్యరాజ్ ప్రభంజన్, కౌన్సిలర్లు మునిరాజు, రాజకుమార్, మరియు లేటెస్ట్ టైలర్ ఖలీల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.